ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 20, ఏప్రిల్ 2023 16 పేజీలు

# జిల్లా జడ్జిల బదిలీలు



2లో...

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 36

సహర్
ఉ॥ 04 : 29



# విచారణకు.. 25 రోజులా?

లైంగిక వేధింపుల కేసును నీరుగార్చే ప్రయత్నంలో ఓ ప్రజా ప్రతినిధి, పోలీస్ అధికారుల ప్రమేయంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. కొత్తగూడెం డివిజన్ పరిధిలో ఓ కేసు విషయంలో చీకటి బేరాలపై ఆ 45 లక్షలు ఎక్కడ శీర్షికన వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనం కలకలం రేపింది. ఈ కేసు వ్యవహారం నుండి సదరు ఖమ్మం జిల్లాకు చెందిన నియోజవకర్గస్థాయి ప్రజాప్రతినిధి తేలిగ్గా తప్పుకునే అవకాశాలుండగా సంబంధిత కేసును విచారించిన పోలీసుల మెడకు ఉచ్చు బిగుసుకుంటోంది. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఉన్నత స్థాయి విచారణ జరుగుతుండగా కేసును నీరుగార్చే ప్రయత్నాలు జరిగాయనడానికి ఇప్పటికే తగు ఆధారాలు లభించినట్లు తెలుస్తోంది.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

ఫిర్యాదు అందిందెప్పుడు?
కేసు కట్టిందెప్పుడు?
కూపీలాగుతున్న పోలీస్ అధికారులు
కేసును నీరుగార్చే ప్రయత్నం జరిగినట్లు ఆధారాలు
బాధిత కుటుంబంతో ప్రజాప్రతినిధి రాయబారాలు

2లో..




## విచారణ కొనసాగుతోంది.. బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం

సీసీఎఫ్ భీమా నాయక్ వెల్లడి



# అలీ చుట్టూ బిగుస్తున్న.. ఉచ్చు



వివరాలు 2లో..

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 19 – ప్రభాతవార్త: ఎవరికీ ఏమీ తెలియదులే... అడవి మొత్తం... నా బీట్ పరిధిలోకి వేరే ఎవరొస్తారని నాకు భయం... ఇక్కడ ఏం జరిగినా నేను ఇచ్చే నివేదిక పైనే ఆధారపడుతుంది... ఆ ఎవరికైనా తెలిసినా విచారణకు వచ్చే వారిని కూడా మేనేజ్ చేసుకుంటే... వారికి ఎంతోకొంత ఇచ్చుకుంటే ప్రాబ్లం ఏమీ ఉండదులే అనుకున్న అటవీ అధికారి ఆలీ గుట్టు రట్టు అయ్యే సమయం ఆసన్నమైన సూచనలు కనిపిస్తున్నాయి. మొన్న ఇంటిలిజెన్స్ వర్గాలు ఆరా తీయగా... ఇప్పుడు ఏకంగా సీసీఎఫ్ లైన్‌లోకి వచ్చేశారు. ఇక సదరు అధికారి ఆగడాలకు చెక్ పడినట్లే అవుతుంది. ఇక సదరు అధికారి ఎటూ తప్పించుకునే వీలు లేకుండా అవుతోంది. మెల్లగా తీగ లాగుతున్న అధికారులు ఆ తీగను పట్టుకొని ఉన్న వారెవరెవరో ఒక్కొక్కరిగా బయటికి వస్తున్నారు. దీంతో ఈ సంఘటనతో సంబంధం ఉన్న వారి గుండెల్లో గుబులు మొదలైనట్లు అనిపిస్తోంది. తప్పు చేసిన వారంతా జంకుతున్నట్లు అవగతమవుతోంది. ఏకంగా ఉన్నతాధికారే యాక్షన్ తీసుకుంటామని స్టేట్‌మెంట్ ఇవ్వడంతో తమ




2లో...

# పాలిటెక్నిక్ డిప్లమా.. భవితకు ధీమా

పది తరవాత విద్యార్థుల బెస్ట్ చాయిస్ ఇదే...
తెలుగు రాష్ట్రాల్లో పాలిసెట్ 2023 నోటిఫికేషన్ విడుదల
పదితోనే టెక్నికల్ రంగంలో కెరీర్‌కు మార్గం

చుంచుపల్లి, ఏప్రిల్ 19 – ప్రభాతవార్త: పదో తరగతి తర్వాత విద్యార్థి వేసే ప్రతీ అడుగూ ఎంతో కీలకమైంది. అదే భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తుంది. టెన్త్ తర్వాత పాలిటెక్నిక్ కోర్సుల్లో చేరి పూర్తి చేసుకుంటే. చిన్న వయస్సులోనే ఉద్యోగం, ఉన్నత విద్య అవకాశాలు సొంతం చేసుకునే వీలుంది. డిప్లమాలో టెక్నిక్, నాన్ టెక్నికల్ కోర్సులుంటాయి.

## వైద్య కళాశాల పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

- కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: వైద్య కళాశాల ఏర్పాటుకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం వైద్య కళాశాల పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్య కళాశాలను ఈ సంవత్సరం నుండే ప్రారంభించేందుకు అనుమతులు వచ్చాయని తెలిపారు. 100 సీట్లతో 2023-24 సంవత్సరం వైద్య కళాశాల తరగతులు ప్రారంభం కానున్నాయని, తరగతి గదులు, అనాటమీ తదితర

2లో...



## ముస్లిం సోదరులకు పొంగులేటి ఇఫ్తార్ విందు

ఖమ్మం, ప్రభాతవార్త

ఖమ్మం నియోజవకర్గంలోని ముస్లిం సోదరులకు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం సాయంత్రం ఇఫ్తార్ ధావత్ ఇచ్చారు. తొలుత ముస్లిం మత పెద్దలకు ఖర్జూర తినిపించి రోజును ముగింపజేశారు. అనంతరం వారితో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



2లో...

# విచారణకు 25 రోజులా?

**(మొదటి పేజీ తరువాయి..)**

ముఖ్యంగా కఠిన నిబంధనలు ఉన్న ఆ కేసులో ఫిర్యాదుపై స్పందించడానికి 25 రోజుల వరకు సమయం తీసుకోవడం ప్రజా ప్రతినిధి ప్రమేయాన్ని చెప్పకనే చెప్పినట్లయింది. ఫిర్యాదు అందిన 24 గంటల వ్యవధిలోనే కఠినంగా వ్యవహరించాల్సిన సెక్షన్లు కలిగిన ఈ కేసులో 20 రోజుల పైగా పోలీసులు ఎందుకు తాత్సారం చేయవలసి వచ్చిందన్న కోణంలో విచారణ జరుగుతున్నట్లు తెలుస్తోంది.

ఈ నేపథ్యంలో సంబంధిత స్టేషన్ అధికారులను ఈ కేసులో బాధ్యులను చేసే అవకాశం స్పష్టంగా కనిపిస్తుండగా సదరు ప్రజా ప్రతినిధి కక్కుర్తిపై కూడా ఇప్పటికే అధిష్టానానికి ఫిర్యాదులు వెళ్లినట్లు సమాచారం.

అదలా ఉండగా లైగింక వేధింపుల కేసులో రూ.45 లక్షలు చేతులు మారగా వాటాలు కూడా పంచుకున్న నేపథ్యంలో ఈ వ్యవహారం వెలుగు చూడటంతో సదరు ప్రజా ప్రతినిధి బుధవారం నేరుగా రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. సంబంధిత మండల ప్రజా ప్రతినిధులను బాధిత కుటుంబం వద్దకు పంపి వారికిచ్చిన నగదు తిరిగి ఇవ్వాలని బలవంతం చేయించినట్లు తెలుస్తోంది. అయితే అన్యాయం జరిగిన తమకు అందాల్సిన సొమ్మంతా దగ్గర పెట్టుకొని తిరిగి మమ్మల్నే బెదిరిస్తారా అంటూ వారు నిలదీయడంతో సదరు మండల స్థాయి ప్రజా ప్రతినిధి వల్లగా జారుకున్నట్లు సమాచారం. ఏదేమైనప్పటికీ ఓ నిరుపేద గిరిజన కుటుంబానికి జరిగిన అన్యాయంపై అండగా నిలవాల్సిన ప్రజా ప్రతినిధి నిందితునికి వంత పాడటం ద్వారా ఇప్పటికే ప్రజల్లో పలుచనవగా, ఈ పాపంలో పాలుపంచుకున్న పాపానికి పోలీసు అధికారులు కూడా బదిలీ కావాల్సిన పరిస్థితి నెలకొంది. ఏదేమైనప్పటికీ సంబంధిత కేసు విషయంలో ఖాకీల కక్కుర్తి కూడా వెలుగు చూడటంతో నేడో రేపో శాఖాపరమైన చర్యలు తీసుకునే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

## జిల్లా జడ్జిల బదిలీలు

**(మొదటి పేజీ తరువాయి..)**

**ఖమ్మం లీగల్, ప్రభాతవార్త**

వార్షిక బదిలీల్లో భాగంగా జిల్లా సెషన్స్ జడ్జిలను బదిలీ చేస్తూ తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 41 మంది జడ్జిలు బదిలీ కాగా వారిలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల జడ్జిలుకూడా ఉన్నారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లా జడ్జిగా పనిచేస్తున్న టి.శ్రీనివాసరావు గోదావరిఖని జిల్లాకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెషన్స్ జడ్జి పి. చంద్రశేఖర ప్రసాద్ మహబూబాబాద్‌కు బదిలీ అయ్యారు.

## 'ఆలీ' చుట్టూ బిగుస్తున్న ఉచ్చు...

**(మొదటి పేజీ తరువాయి..)**

పనైపోయిందిలే అనుకుంటున్నారు. ఈ మేరకు వరుస కథనాలపై వివరణ అడిగిన 'వార్త' ప్రతినిధికి సదరు అధికారి ఇచ్చిన వివరణ తీరును బట్టి చూస్తే ఒక ఎవరైనా సరే ఉపేక్షించేది లేదంటూ తెలుస్తోంది. ఏది ఏమైనా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వారు ఎంతటి వారైనా సరే చర్యలు తీసుకోవడం తప్పదంటూ అవగతమవుతోంది.

**- బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం : సీసీఎఫ్ భీమా నాయక్ వెల్లడి**

'వార్త' దినపత్రికలో వస్తున్న వరుస కథనాలకు చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ భీమా నాయక్ స్పందించారు. అటవీ సంపదను అక్రమంగా దోచుకుంటున్న వారిని ప్రోత్సహిస్తున్న అటవీ సిబ్బంది, అధికారులు ఎవరైనా సరే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం. ఇటీవల వస్తున్న కథనాలపై పూర్తిస్థాయిలో విచారణ కొనసాగుతోంది. వాస్తవాలను నిగ్గు తేల్చి ఇప్పటి వరకు జరిగిన కర్రలు, రాళ్లు, ఇసుక, మట్టి తోలకాలకు సంబంధించిన వాటిలో అసలైన బాధ్యులు, లంచం తీసుకొని గ్రీన్ సిగ్నల్ ఇస్తున్న వారిపై చర్యలు తీసుకుంటాం. - ఈ అంశంపై డీఎఫ్‌వో రంజిత్ నాయక్‌ను వివరణ కోరగా... ఈ విషయంపై తాము పూర్తి విచారణ మొదలుపెట్టడం జరిగిందని, తప్పు చేసిన వారు ఎవరైనా సరే ఉపేక్షించేది లేదు. వారు తప్పు చేసినట్లు తేలితే చర్యలు తీసుకుంటాం.

## వైద్య కళాశాల పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**




విభాగాల పనులు పరిశీలించారు. అదేవిధంగా బ్యాంక్, పోస్టాఫీస్, నాన్ గెజిటెడ్ అధికారుల కార్యాలయ భవనాలు ఇంకా ఖాళీ చేయకపోవడంపై వెంటనే ఖాళీ చేసి వైద్య కళాశాలకు అప్పగించాలని తెలిపారు. పనుల్లో వేగంతో పాటు కూలీల సంఖ్య పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణ సహాయ కలెక్టర్ రాధికా గుప్తా, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు, జిల్లావైద్యారోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. మాలతి, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, టీఎస్ఎంఐడీసీ ఈఈ ఉమా మహేశ్వరరావు, డిఈ శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ శైలజ, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు పొంగులేటి ఇఫ్తార్ విందు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ సందర్భంగా వారితో జరిగిన చిట్ చాట్‌లో రంజాన్‌కు సంబంధించిన పలు ఆసక్తి విషయాలను పొంగులేటి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధావత్‌కు విచ్చేసిన సోదరి సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలను ప్రత్యేకంగా తెలిపి తోఫాను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, మువ్వా విజయబాబు, తుళ్లూరి బ్రహ్మయ్య, విజయబాయి, నారపోగు వెంకట్, చావా శివరామకృష్ణ, కార్పొరేటర్ దొడ్డా నగేష్, ఇమామ్ భాయ్, మియాభాయ్, ముస్తాఫా, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ డిప్లమా... భవితకు ధీమా...

**(మొదటి పేజీ తరువాయి..)**

వీటిని పూర్తిచేసిన విద్యార్థులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ పడవచ్చు. వీరికి ప్రైవేట్ రంగంలోనూ అవకాశాలు విస్తృతం. పలు పాలిటెక్నిక్ కాలేజీల్లో డిప్లమా పూరినత చేసిన విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ద్వారా ఉద్యోగాలు లభిస్తున్నాయి...

పదో తరగతి తర్వాత స్వల్ప వ్యవధిలోనే ఉద్యోగం, ఉపాధి పొందాలనుకునే వారికి అందుబాటులో ఉన్న చక్కటి మార్గం... పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం పాలీసెట్ 2023 ప్రకటనలు విడుదలయ్యాయి. పాలిసెట్‌లో సాధించిన ర్యాంకు ఆధారంగా ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో మైదేళ్లు, మూడున్నరేళ్ల డిప్లమా కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చు. టెక్నికల్ కోర్సులతో పాటు అగ్రికల్చర్, హార్టికల్చర్, వెటర్నరీ వంటి ప్రత్యేక డిప్లమా కోర్సుల్లోనూ చేరొచ్చు...

తెలుగు రాష్ట్రాల్లో పాలిటెక్నిక్ కోర్సులు, ప్రవేశాలకు నిర్వహించే పాలీసెట్ పరీక్ష వివరాలు...

**- డిప్లమా కోర్సులు...**

సంప్రదాయ డిప్లమా కోరునసలతో పాటు ప్రస్తుతం డిమాండ్ ఉన్న కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్, కమ్యూనికేషన్ అండ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్, క్లౌడ్ కంప్యూటింగ్ అండ్ బిగ్ డేటా, సైబర్ సెక్యూరిటీ, వెబ్ డిజైనింగ్ తదితర కోర్సులను పలు పాలిటెక్నిక్ కాలేజీలు అందిస్తున్నాయి. విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా ఇష్టమైన కోర్సులను ఎంపిక చేసుకోవచ్చు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి పాలీసెట్‌లో సాధించిన ర్యాంక్ ఆధారంగా ఆయా కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

**- టెక్నికల్ కోర్సులు...**

సివిల్, మెకానికల్, ఆర్కిటెక్చరల్ అసిస్టెంట్ షిప్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్, కంప్యూటర్ సైన్సెస్ అండ్ ఇంజనీరింగ్, మైనింగ్ ఇంజనీరింగ్, ఆటోమొబైల్, కమర్షియల్ అండ్ కంప్యూటర్ ప్రాక్టీస్, గార్మెంట్ టెక్నాలజీ, హోమ్ సైన్స్, మెటలర్జికల్, కెమికల్, సిరామిక్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, టెక్స్‌టైల్ రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండీషనింగ్, పెట్రోలియం టెక్నాలజీ, ఫుట్‌వేర్, ప్యాకేజింగ్, ప్రింటింగ్, లెదర్ టెక్నాలజీ లాంటివి ఉన్నాయి. నాన్ టెక్నికల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరి కల్చర్ లాంటి నాన్ టెక్నికల్ డిప్లమా కోర్సుల్లో పాలీసెట్ ద్వారా ప్రవేశం పొందే వీలుంది.

**- కాలవ్యవధి...**

టెక్నికల్ కోర్సుల్లో మూడేళ్లు లేదా మూడున్నరేళ్ల కాలవ్యవధితో అందిసాతరు. నాన్ టెక్నికల్ కోరునసలు మూడేళ్లు లేదా రెండేళ్ల కాలవ్యవధిలో ఉంటాయి. సెమిస్టర్ విధానంలో బోధన ఉంటుంది. కోర్సుల్లో భాగంగా ఇండస్ట్రియల్ ట్రైనింగ్ కూడా ఉంటుంది.

**- అర్హతలు...**

పదోతరగతి లేదా తత్సమాన విద్యను మేథమెటిక్స్ ఒక సబ్జెక్టుగా కనీసం 85 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారు ఆయా రాష్ట్రాల పాలీసెట్‌లకు దరఖాస్తుకు అర్హులు.

**- పాలీసెట్ పరీక్షలు ఇలా...**

రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి పాలీసెట్ పరీక్షలు ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు.

**- ఏపీ పాలీసెట్...**

ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించే పరీక్షలో మొత్తం 120 ప్రశ్నలుంటాయి. ప్రతీ ప్రశ్నకు ఒక మార్కు కేటాయిస్తారు. నెగెటివ్ మార్కులు లేవు. పరీక్ష సమయం రెండు గంటలు. మొత్తం మూడు విభాగాల నుంచి ప్రశ్నలు అడుగుతారు. మ్యాథ్స్‌లో 50, ఫిజిక్స్‌లో 40, కెమిస్ట్రీలో 30 మార్కులు చొప్పున ప్రశ్నలుంటాయి.

**- తెలంగాణ పాలీసెట్...**

తెలంగాణ పాలీసెట్ ద్వారా రెగ్యులర్ పాలిటెక్నిక్ కోర్సులతో పాటు అగ్రికల్చర్, ఫిషరీస్, వెటర్నరీ, హార్టికల్చర్ డిప్లమాలో ప్రవేశాలు పొందవచ్చు. తెలంగాణ పాలీసెట్‌లో మ్యాథ్స్ 60, ఫిజిక్స్ 30, కెమిస్ట్రీ 30, బయాలజీకి 30 ప్రశ్నలుంటాయి. పరీక్ష సమయం 2 గంటలు. రెగ్యులర్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాలు కోరుకునే వారు బయాలజీ విభాగాన్ని రాయనవసరం లేదు. అన్ని కోర్సులు లేదా ప్రత్యేకమైన కోర్సుల్లో చేరాలనుకునే వారు మాత్రమే బయాలజీ విభాగాన్ని రాయాలి. తెలంగాణ పాలీసెట్ ప్రవేశాలకు సంబంధించి ప్రతీ అభ్యర్థికి రెండు వేరువేరు ర్యాంకులను జనరేట్ చేస్తారు. టెక్నికల్ పాలిటెక్నిక్, అగ్రికల్చర్ అండ్ వెటర్నరీ డిప్లమాగా ర్యాంకులను జనరేట్ చేసి ప్రవేశాలను కల్పిస్తారు. టెక్నికల్ కోర్సుల్లో ప్రవేశాలు పొందాలనుకునే వారి మార్కుల విధానం 120గా ఉంటుంది. ఇందులో మ్యాథ్స్ 60, ఫిజిక్స్ 30, కెమిస్ట్రీ 30గా ఉంటాయి. అగ్రికల్చర్ అండ్ వెటర్నరీ డిప్లమా కోర్సుల మార్కుల విధానం కూడా 120గా ఉంటుంది. కానీ ఇందులో మ్యాథ్స్ (60/2=30) - 30. ఫిజిక్స్ 30, కెమిస్ట్రీ 30, బయాలజీలో 30 మార్కులు ఉంటాయి.

**- ఉన్నత విద్య...**

డిప్లమా పూర్తి చేసిన అనంతరం ఉన్నత విద్య మీద ఆసక్తి ఉంటే.. ఈసెట్ పరీక్ష రాసి లేటరల్ ఎంట్రీ ద్వారా నేరుగా బీటెక్/బీఈ రెండో సంవత్సరంలో చేరొచ్చు. ఈ విద్యార్హతతో ఎంసెట్, ఐఐటీ, జేఈఈ లాంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు పోటీ పడొచ్చు.

**- ఉద్యోగావకాశాలు...**

పాలిటెక్నిక్ డిప్లమా పూర్తి చేసిన విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు సొంతం చేసుకోవచ్చు. రైల్వే, ఆర్మీ, గెయిల్, ఓఎన్‌జీసీ, డీఆర్‌డీవో, బీహెచ్‌ఈఎల్, మహారత్న, నవరత్న, రైల్వేలో జేఈ పోస్టులు, సింగరేణి సంస్థలో అవకాశాలు లభిస్తాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన రోడ్లు, భవనాలు, పంచాయతీరాజ్, ఇరిగేషన్, వ్యవసాయం తదితర శాఖల్లో డిప్లమా విద్యార్హతతో ఉద్యోగ అవకాశాలున్నాయి.

**- ప్రైవేట్‌రంగం...**

ఈ కోర్సులను పూర్తి చేసిన అభ్యర్థులు ప్రైవేట్ రంగంలో కన్‌స్ట్రక్షన్, ఆటోమొబైల్, పవర్ ప్లాంట్స్, కమ్యూనికేషన్స్, మ్యానుఫ్యాక్చరింగ్, తదితర విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు. బీటెక్ ఇంజనీరింగ్ విద్యార్థులతో పోలిస్తే డిప్లమా కోర్సులను పూర్తిచేసిన వారికి సంస్థలు ప్రాధాన్యం ఇస్తున్నాయి.

- ఉపాధి కోసం పాలిటెక్నిక్ చదువు: ప్రిన్సిపాల్ నాగముని నాయక్, కొత్తగూడెం పాలిటెక్నిక్ కాలేజీ మారుతున్న సాంకేతిక ప్రపంచానికి అనుగుణంగా పాలిటెక్నిక్ విద్యకు ఎంతో ప్రాధాన్యత పెరుగుతోంది. పాలిటెక్నిక్ చదివితే ఉద్యోగ అవకాశాలు ఎక్కువే ఉన్నాయి. ప్రభుత్వ రంగంలో ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగ్, రోడ్లు, భవనాలు, రైల్వే, ఎయిర్ లైన్స్, ట్రాన్స్‌పోర్ట్, టీఎస్ఆర్‌టీసీ, ఏపీఎస్ఆర్‌టీసీ, ట్రాన్స్‌కో, జెన్కో, బీహెచ్‌ఈఎల్, ఎన్‌టీపీసీ, గనులు, ఇండియన్ ఆర్మీ, నేవీ, ఈసీఐఎల్, ఎస్ఏఐఎల్, జీఎఐఎల్, కమ్యూనికేషన్ ఎస్సై, ఎంహెచ్ఏ, ఎన్ఐఎన్, ఎన్‌పీఐ, డిప్యూటీ ల్యాండ్ సర్వేయర్ ఇన్ మండల్ పరిషత్ ఆఫీస్, డీఆర్‌డీవో, డీఆర్‌డీఎల్ తదితరవి...

ప్రైవేట్ రంగంలో... కార్పొరేట్ సంస్థల్లో సూపర్‌వైజర్ స్థాయి ఉద్యోగాలు, పలు ప్రైవేట్ ఇంజనీరింగ్ ఇన్ఫోసిస్, విప్రో, సీటీఎస్, ఇన్ఫోటెక్, హుండాయ్, జీవీకే, జీఎంఆర్, ఎల్అండ్‌టీ, బజాజ్, హీరో, హోండా, టాటా, టయోటా మొదలగునవి... పాలిటెక్నిక్ తర్వాత ఉద్యోగ అవకాశంపై ప్రయత్నిసూనతనే ఉన్నత చదువుబీటెక్ (ఈసీఈటీ ఎంట్రెన్స్) ద్వారా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలల్లో, ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల్లో ద్వితీయ సంవత్సరంలో ప్రవేశం ఉంటుంది. అతి చిన్నవయస్సుల పెద్ద ఉద్యోగం లభించే సులభమైన మార్గము పాలిటెక్నిక్ చదువు అని నిపుణులు చెప్తున్నారు.

# పేలిన రెండు గ్యాస్ సిలెండర్లు- ద్విచక్రవాహనం ధ్వంసం

**లేగదూడ మృతి -కుప్ప కూలిన రెండు షెడ్లు**

*దమ్మపేట రూరల్ , ప్రభాతవార్త :*

మండల పరిధిలోని రంగువారిగూడెం అగ్నికి ఆహుతైన ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం లేకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. చీమలపాడు గ్యాస్‌పేలుడు ఘటన మరవకముందే పెను ప్రమాదం బుధవారం మధ్యాహ్నం సమయంలో చోటుచేసుకుంది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేనందున ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని స్థానిక పంచాయితీ సర్పంచ్ ఆళ్ళ ప్రభావతి తెలిపారు. వివరాలను పరిశీలిస్తే ఆంధ్రాలోని ఏలూరుకు చెందిన బాట్ల చెన్నారావు, బాల శ్రీనివాసరావు అనే రెండు కుటుంబాలకు చెందిన వారు గత కొంతకాలం క్రితం ఈ ప్రాంతానికి వలసవచ్చి ఇక్కడే రెండు రేకుల షెడ్లు నిర్మించుకొని దానిలో జీవనం సాగిస్తున్నారు. వీరిరువురు పశువుల కాపరులు, మొక్కజొన్న



వ్యవసాయ దారులు. బుధవారం ఎప్పటిలాగానే కుటుంబ యజమానులు వ్యవసాయ పనులకు వెళ్ళగా, ఇంట్లోని మహిళలు పశువులను తీసుకొని కాపరిగా వెళ్ళారు. ఇంట్లో దాదాపుగా 8 సంవత్సరాల బాలిక మాత్రమే ఉంది. ఆడుకోవడానికి ప్రక్క ఇంటికి వెళ్ళిన సమయంలో రైతుల ఇండ్ల షెడ్ల నుండి పొగలు వ్యాపించాయి. దానితో కంగారుపడ్డ స్థానికులు మంటలు ఆర్పేందుకు యత్నించుచుండగా , చీమలపాడు ఘటన ఒక్కసారి గుర్తుకు తెచ్చుకున్నారు. ఇంతలోనే ఒక్కసారిగా రెండుషెడ్లలో ఉన్న గ్యాస్ సిలెండర్లు రెండు ప్రేలాయి. దీంతో అక్కడ ఉన్నవారు ఒక్కసారిగా ఖంగుతిన్నారు. పొరబాటున ఆత్యుత్సాహంతో ముందుకు వెళ్ళి ఉంటే పరిస్థితి ఏమైఏదోనని



గాబరాపడ్డారు. కానీ దగ్గరే గొడ్లసావిడిలో ఉన్న మూగజీవి లేగదూడను విప్పలేకపోవడంతో అక్కడిక్కక్కడే మృతి చెందింది. అంతేగాక ద్విచక్రవాహనం కాలి బూడిదయ్యింది. కట్టుకున్న బట్టలు తప్ప ఆ కుటుంబాలకు ఏమీ మిగలలేదు. దానితో పపాటుగా ఇంట్లో పంటను అమ్మిన రెండు లక్షల షుమారు నగదుకూడా కాలి బూడిదయ్యిందని విలపించారు బాదితులు. స్థానికుల సహాయంతో ప్రస్తుతం రాత్రి గడుస్తుంది. స్థానిక సర్పంచ్ ఆళ్ళ ప్రభావతి జంగం లు కలిసి కట్టువస్త్రాలు, ప్రస్తుతానికి ఆహారం అందించారు. స్థానికులు అండగా ఉన్నారు.

# ముస్లింలకు రంజాన్ కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సండ్ర

*సత్తుపల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:*

కుల మతాలకు అతీయుతంగా అన్ని కులాలను రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆధరిస్తుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం కులాల వారికి ధనిక, బీద అనే భేదాలు లేకుండా సంతోషంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ రంజాన్ తోపా కిట్లను బుధవారం వేంసూరు మండలంలో దాదాపు 200 మందికి అందజేశారు. అనంతరం మసీదులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర ముస్లీం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. నెల రోజులపాటు ఉపవాస దీక్షలతో పవిత్రంగా ముస్లీం సోదరి, సోదరులు జరుపుకునే ఈ రంజాన్ పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ప్రతి ఏడాది



ప్రభుత్వం ముస్లీంలకు అందించే రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది కూడా పంపిణీ అందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన దగ్గరి నుంచి బతుకమ్మ పండుగకు మహిళలను గౌరవిస్తూ చీరలను, క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ సోదరిలకు మరియు రంజాన్ పండుగ సందర్భంగా ముస్లీం సోదరీమణులకు ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తూ ఈ విధంగా వారికి కిట్లను అందజేస్తూ పండుగను ఘనంగా జరుపుకునే విధంగా సీఎం కేసీఆర్ చేయూతనిస్తున్నారని ఆయన అన్నారు. ప్రజల సంక్షేమం కోసం రాష్ట్రంలో కోట్లాది రూపాయలు వెచ్చించి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, దళిత బంధు, రైతు బంధు తదితర ఎన్నో పథకాలు అందిస్తున్నటువంటి దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ప్రజల కోసం కష్టపడే ఈ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రానున్న రోజులలో ప్రజలు ఆదరించాలని ఎమ్మెల్యే సండ్ర కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీఓ సీహెచ్. సూర్యనారాయణ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, తహసీల్దార్ ఎస్‌పి .నారాయణమూర్తి, ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు, ఎంపిటీసీ నాయుడు వెంకటేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, సర్పంచ్ ఫైజుద్దీన్, మసీదు సదర్ సుభాని, అబ్దుల్ రహీం తదితర ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## అంజయ్య మరణం పార్టీకి తీరని లోటు : వాసిరెడ్డి



*ఎర్రుపాలెం ప్రభాతవార్త:*

ఎర్రుపాలెం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బుర్ర అంజయ్య మంగళవారం హైదరాబాద్‌లో ప్రభుత్వ ఆసుపత్రిలో గుండె జబ్బుతో మృతిచెందాడు. బుధవారం మృతిని భౌతికకాయాన్ని దర్శించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం, ఎర్రుపాలెం మండల టీడీపీ కన్వీనర్, ఎస్సీ సెల్ నాయకులు, ఎంపీటీసీ దోమందుల సామేలు, టీడీపీ సీనియర్ నాయకులు గూడూరు వెంకటేశ్వరరెడ్డి, తెలుగు రైతు నాయకులు శీలం నాగిరెడ్డి, టీడీపీ మైనార్టీ సెల్ నాయకులు షేక్ లాల్, మోహన్‌రావు తదితరులు తెలుగుదేశం జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని ప్రకటించారు. పార్టీ ప్రారంభం నుండి అంకితభావంతో పనిచేసి పార్టీకి వెన్ను దన్నుగా ఉండి కార్యకర్తలకు స్ఫూర్తి దాయకంగా ఉన్న బుర్ర అంజయ్య మృతి పార్టీకి తీరనిలోటు అని రామనాధం అన్నారు. సర్పంచ్ అప్పారావు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు కందాళ విజయమ్మ ఆర్థిక సహాయం



*ఖమ్మం రూరల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:*

రూరల్ మండలం మద్దులపల్లిలో గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన కుటుంబాలను పాలేరు శాసన సభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి సతీమణి కందాళ విజయమ్మ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు 10వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 19:*

అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా బుధవారం హాలియాలోని అచ్చిరెడ్డి థియేటర్‌లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హాలియా అగ్నిమాపక అధికారి యుగేందర్ అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుకోకుండా అగ్ని ప్రమాదాలు సంబవిస్తే తీసుకోవాల్సిన చర్యలు గురించి తెలియజేశారు. అదే విధంగా ఎప్పుడైన అగ్ని ప్రమాదం జరిగే వెంటనే 101కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో శంకర్, శ్రీనివాస్, నాగుల్‌మీర, జలంధర్, రాహుల్‌రెడ్డి, థియేటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పెద్దులకు ఘన నివాళి



*తిరుమలాయపాలెం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దామల్ల పెద్దులు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా స్థానికులు ద్వారా సమాచారం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్, కేతిని హరీష్‌లు పెద్దులు భౌతిక కాయంపై పార్టీ జెండాను కప్పి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దామల్ల పెద్దులు తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించినప్పటి నుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా నాయకుడిగా ఎన్నో సేవలు అందించి తృతీయ శ్వాస వరకు నమ్మిన పార్టీ ఎదుగుదల కోసం కృషి చేశాడని ఆయన మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు నాగార్జున, శ్రీనివాస్, చుండూరు రాజరాజేశ్వరి, పొలదుగు కృష్ణప్రసాద్, పిండిప్రోలు సర్పంచి తెలుగుదేశం పార్టీ మండల కో ఆర్డినేటర్ నామా ప్రసాద్, చంద్ర రవి, కొక్కిరేణి ఉప సర్పంచ్ సిరిగద్దె ఉపేందర్, చావా సాంబశివరావు, దామళ్ళ అశోక్, ప్రసాద్, అశోక్, బొడేపూడి రవి, జ్యోతిబసు, గ్రామ నాయకులు, పార్టీలకు అతీతంగా భారీగా పాల్గొని వారికి నివాళులర్పించారు.

## అహ్మద్ జ్ఞాపకార్థం రంజాన్ తోఫా పంపిణి



*తల్లాడ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త*

రియల్ ఎస్టేట్ వ్యాపారి షేక్ ఖదీర్ తన తండ్రి షేక్ అహ్మద్ జ్ఞాపకార్థం రూ. 1.50 లక్షలు విలువచేసే రంజాన్ తోఫాను మండల పరిధిలోని తల్లాడ, ఎన్టీఆర్ నగర్ కాలనీ, నారాయణపురం, మల్లవరం గ్రామాల్లోని పేద ముస్లింలకు అహ్మద్ సతీమణి షేక్ బీజాన్‌బి చేతుల మీదుగా అంద జేశారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరులు భక్తి శ్రద్దలతో ఆనందో త్సాహాల నడుమ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షేక్ అక్బర్, బహదూర్, బహర్లి, ఖదీర్, నసీన్‌లతో పాటు మండల కోఆప్షన్ సభ్యులు షేక్ ఈసుబ్, గాలిబ్, మదార్, అన్వర్, జానిబాబు పాల్గొన్నారు.

## కిష్టారంలో చలివేంద్రం ఏర్పాటు



*సత్తుపల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కిష్టారం గ్రామ పంచాయతీ సర్పంచ్ చెట్టుమాల రేణుకా ఈశ్వర్ వేసవికాలం దృష్ట్యా బుధవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సర్పంచ్ రేణుకా ఈశ్వర్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు, బాటసారులు మంచినీటికి ఇబ్బందులు పడకుండా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రజలు, పాదాచారులు ప్రతి ఒక్కరు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొలపనేని ధనుంజయరావు, కార్యదర్శి రవి, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



కేసిఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద జిల్లా నాయకురాలు కెచ్చెల కల్పన డిమాండ్ చేశారు. మంగళవారం అశోక్‌నగర్ కాలనీలోని ఆ పార్టీ కార్యాలయంలో కాల్వ కుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కెచ్చెల కల్పన మాట్లాడుతూ .. అశోక్‌నగర్ కాలనీలో 10 రోజుల నుండి మంచినీరు సరఫరా రావడం లేదని, డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉందని, రేషన్ బియ్యం సరఫరా చేస్తున్నప్పటికి తినటానికి ఇబ్బందిగా లావుగా ఉంటున్నాయని, ఇండ్లు లేని వారికి రెండు పడకల గదుల హామీ ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు ఇవ్వకపోవడం అన్యాయమని, దళిత బంధు అర్హులైన దళితులందరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గొట్టాల రమాదేవీ, రేవతి, వరలక్ష్మి, సావిత్రి, షకీరా, ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీతో ముఖాముఖి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భద్రాచలం మండల అధ్యక్షుడు జే.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి జిల్లా కార్యదర్శి, మండల ప్రధాన కార్యదర్శి ఎస్.విజయకుమార్ హాజరై మాట్లాడుతూ .. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డితో ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యలపై చర్చించడం కోసం 2 నెల 20న గురువారం సాయంత్రం 6 గంటలకు యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జరుగు ముఖాముఖి కార్యక్రమానికి హాజరవుతున్నారని, కావున ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కోశాధికారి ఎస్.ఆశాలత, మండల కార్యదర్శి ఏ.రమేష్, పూర్ణ, పార్వతి, తదితరులు పాల్గొన్నారు .

## కమ్యూనిస్టులకు ప్రజలే బుద్ధి చెప్పుతారు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

బీజేపీ పార్టీపై లేనిపోని నిందలు వేస్తూ పబ్బం గడుపుతున్నా కమ్యూనిస్టు పార్టీలకు రానున్న రోజుల్లో ప్రజలు ఓటు బ్యాంకు ద్వారా బుద్ధి చెపుతారని బీజేపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెట్టి వెంకటరాజు అన్నారు. మండల పరిధిలోని రేగుబల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ప్రజాపోరు బాటలో సీపీఐ నాయకుడు కూనంనేని సాంబశివరావు బీజేపీపై లేని పోని నిందలు వేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. రానున్న రోజుల్లో కమ్యూనిస్టులకు ప్రజలు బుద్ధి చెపుతారని భారతదేశాన్ని కాపాడాలంటే బిజేపీ అధికారంలో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర, కొమురయ్య, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

**-9వ సారి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న ఫైర్ కానిస్టేబుల్ సతీష్**

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*





అశ్వాపురంకు చెందిన 70 సంవత్సరాల వయస్సు గల కమలమ్మకు ప్రమాదవశాత్తు కాలు విరగడంతో ఆపరేషన్ కోసం భద్రాచలం పట్టణంలోని జయభారతి ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆపరేషన్‌కు సరిపడనంత రక్త పరిమాణం తక్కువగా ఉండడంతో వైద్యులు అత్యవసరంగా రక్తం ఎక్కించాలని సూచించారు. మహిళ యొక్క రక్తం ఓ నెగిటీవ్ బ్లడ్ అనేది అరుదైన బ్లడ్ కావడంతో రక్తం దొరకక ఇబ్బంది పడుతున్న సమయంలో రక్తం కోసం మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్‌ను ఆశ్రయించగా వెంటనే స్పందించిన ట్రస్ట్ సభ్యులు ఫైర్ కానిస్టేబుల్ బండారీ సతీష్ ద్వారా రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు నందు రక్తదానం చేయించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళ కమలమ్మను ఆదుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు డా.ఎస్.ఎల్. కాంతారావు, ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి మాట్లాడుతూ .. భద్రాచలంలో ఒకవైపు ఫైర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ, మరోవైపు సతీష్‌ది అరుదైన ఓ నెగిటివ్ బ్లడ్ గ్రూప్ కావడంతో ఆపదలో ఉన్న వారికి నేనున్నానంటూ ముందుకు వచ్చి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుతూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. గతంలో భద్రాచలం పట్టణానికి చెందిన మహిళ ఖమ్మం పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికితన పొందుతూ అత్యవసరంగా ఓ నెగిటివ్ బ్లడ్ అవసరం ఉన్న విషయాన్ని తెలుసుకుని బండారు సతీష్ భద్రాచలం నుండి ఖమ్మం వెళ్ళి రక్తదానం చేశారని తెలిపారు. అనంతరం ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా కో.ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు రక్తదాతకు రక్తదాన పత్రం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా రక్తదాతకు వైద్యులు ట్రస్ట్ నిర్వహకులు అభినందించారు. బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

## సీపీఆర్‌పై పోలీసులకు, ఉద్యోగస్తులకు అవగాహన

**-ఉద్యోగస్తులతో ప్రాక్టిస్ చేయించిన వైద్యులు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ఆకస్మికంగా గుండెపోటు సంబవించినప్పుడు కార్డియో ఫల్మనరీ రిససీకేషన్ (సీపీఆర్)ను ఎలా నిర్వహించాలో పలువురు పోలీసు సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది మండల పరిషత్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బందికి దుమ్ముగూడెం వైద్యాధికారులు బుధవారం అవగాహన కల్పించారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారులు డా.బాలాజీనాయక్ పర్యవేక్షణలో దుమ్ముగూడెం పర్ణశాల, నర్సాపురం పీహెచ్‌సీ వైద్యాధికారులు డా.పుల్లారెడ్డి, డాక్టర్ రేణుకారెడ్డి, డాక్టర్ ఉషాంత్‌రావులు, అవగాహన కల్పించారు. దుమ్ముగూడెం స్టేషన్ ఆవరణలో సీఆర్‌పీఎఫ్, పోలీసు సిబ్బందికి సీపీఆర్‌పై శిక్షణ కల్పించారు. అలాగే మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల ప్రజా పరిషత్ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందికి అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి, సీ.ఐ దోమల రమేష్, ఎస్సైలు రవికుమార్, కేశవ్, సీఆర్‌పీఎఫ్ డీఎస్పీ రేవతి, సీఆర్‌పీఎఫ్ సీ.ఐ పలువురు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## వీవోఏలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**-వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మర్మం చంద్రయ్య**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*




సెర్ప్‌లో పనిచేస్తున్న వీవోఏలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు సీపీయం పార్టీ సీనియర్ నాయకుడు మర్మం చంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో లక్ష్మీనగరం గ్రామంలో వీవోఏలు చేస్తున్న సమ్మె శిభిరాన్ని ఆయన బుధవారం సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రూ.3,900ల వేతనంతో వీవోఏలను ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటుందని వారికి కనీస వేతనం చట్టం ప్రకారం రూ.26వేలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వీవోఏలు, తదితరులు పాల్గొన్నారు.

## దబ్బనూతులలో నేటి నుండి క్రికెట్ పోటీలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిధిలోని దబ్బనూతుల గ్రామంలో దబ్బనూతుల యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు బుధవారం ప్రారంభమవుతున్నట్లు నిర్వహకులు తోట రమేష్, సోందె రమేష్, పిచోడి రాజులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి రూ.25,116ల ట్రోఫీని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో అందించనున్నామని ద్వితీయ బహుమతిని రూ.15,116ల ట్రోఫీని డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆర్థిక సహాయంతో అందించనున్నట్లు వారు తెలిపారు. ప్రతి మ్యాచ్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డుతో పాటు మ్యాన్ ఆఫ్ ది సిరీఫ్ బెస్ట్ బ్యాట్స్‌మెన్, బెస్ట్‌బౌలర్‌లకు బహుమతులు కూడా అందించనున్నట్లు వారు తెలిపారు. ఆసక్తి గల టీంలు 9949263057, 9959318961, 6309622571 నెంబర్‌ను సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## మండల్ లీగల్ సర్వీస్ కమిటీ భద్రాచలం ఆధ్వర్యంలో ఫైర్ ఎవేర్నెస్ ప్రోగ్రాం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



ఒక హృదయం స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఫైర్ ఎవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. తరుచూ జరుగుతున్న అగ్ని ప్రమాదాలపై భద్రాచలం అగ్నిమాపక సిబ్బంది ఎస్సై శ్రీనివాస్(ఎస్ఎఫ్ఓ) విద్యార్థులకు గ్రామ పెద్దలకు వివరించారు. ఏబిసి, ఫైర్ గురించి, వంట గ్యాస్, ఫైర్ గురించి, ఎలక్ట్రికల్ ఫైర్ గురించి వారు ప్రాక్టికల్‌గా చూపిస్తూ డ్రిల్ చేశారు. ఒక ఫైర్ అవుతున్నప్పుడు దానికి ఆక్సిజన్ లెవల్స్ ఎలా తగ్గించాలి, సిలిండర్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఫైర్ ఎస్ఐ శ్రీనివాస్ అందరికీ రెండు గంటల పాటు క్షుణ్ణంగా వివరించారు. విద్యార్థుల చేత మంటలు ఆర్పించారు. అలాగే ఏబీసీ పౌడర్ గల ఫైర్ సిలిండర్‌ని ఎలా ఉపయోగించాలి, దానిపై బాలబాలికలు చేత డ్రిల్ నిర్వహించారు. 1944లో ఒక షిప్‌లో జరిగిన్న అగ్ని ప్రమాదంలో 60 మంది ప్రేయాణికుల దుర్మణం గురించి వారు వివరించారు. ఇలాంటి సంఘటనలు మరెప్పుడూ జరగకూడదని వారు వివరించారు. సారపాక గ్రామపంచాయతీ ఈవో కే.మహేష్, సామాజిక సేవా కర్త సాలయ్య, ఒక హృదయం సోషల్ వెల్ఫేర్ ప్రెసిడెంట్ మిట్ట కంటి సంజీవరెడ్డి, ఒక హృదయం ట్రెజరర్ పొన్నాల కవిత, చర్చి, స్కూలు బాల బాలికలు, సారపాక గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి మిషన్‌భగీరథ నీరు అందాలి

**మహబూబాబాద్, ఏప్రిల్19, ప్రభాతవార్త**

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంటికి మిషన్‌భగీరథ నీరు అందేలా చూడాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మిషన్ భగీరథ నీరు వృదాకాకుండా ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. పైప్‌లీకేజి అయినట్లైతే వెంటనే అట్టి పైప్‌లను మరామత్తులు చేయించాలన్నారు. సంబందిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వేసవికాలంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా మిషన్ భగీరథ నీరు అందేలా ప్రణాళికలు



రూపొందించాలన్నారు. మిషన్ భగీరథ పనులు ఎక్కడైనా పెండింగ్‌లో ఉంటే సత్వరమే పూర్తిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, బిఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ చిట్యాల జనార్ధన్, పబ్లిక్‌హెల్త్ ఎస్ఈ శ్రీనివాస్, ఈఈ రంజిత్, డిఈ ఉపేందర్, పి.ఆర్.జి వెంకటేషన్, ఎఈ సురేష్, మిషన్ భగీరథ ఏఈ హరీష్, 18వ వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్, డౌలాగర్ శంకర్, తదితరులు పాల్గొన్నారు. మున్సిపాలిటీ సమావేశాల్లో కొంతమంది వార్డు కౌన్సిలర్‌లకు బదులు వారి భర్తలు హాజరుకావడం ఎంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారిక సమావేశాలకు ఇలా హాజరవుతుంటే బయట ఇంకెంత చేస్తున్నారో అనడానికి ఇదే నిదర్శనం అంటున్నారు. ఎలాంటి పదవులు లేకుండా వారు సమావేశాలకు హాజరవుతుంటే కమీషనర్ ఎలా ఆహ్వానిస్తుందని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఇటీవల జరిగిన సమావేశంలో కూడా ఇలాంటి సంఘటన జరిగితే కమీషనర్‌ను వివరణ కొరగా ఇలాంటివి పునరావృతం కాకుండా చూస్తానని అన్నారు. మరి ఇప్పుడు ఎలా బదులిస్తుందో వేచి చూడాలి.

# మానుకోటలో కుక్కల స్వైర విహారం

## - మహిళకు తీవ్ర గాయాలు

**మహబూబాబాద్, నెహ్రూసెంటర్,ప్రభాతవార్త**

మహబూబాబాద్‌లో కుక్కల సైర్వవిహారం రోజురోజుకు పెరిగిపోతుంది. ఎక్కడ చూసినా కుక్కల గుంపుతో ప్రజలు బయటకు వెళ్లాలంటే భయంతో వణికిపోతున్నారు. ఈ క్రమంలో మున్సిపాలిటి పరిధిలోని సాయిబాబా గుడి సమీపంలో కుక్కల దాడిలో ఒ మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మహిళ సమీపంలోని దుకాణంలో వస్తువులు కొనడానికి వచ్చిన సమయంలో అక్కడే ఉన్న





కుక్క ఒక్కసారిగా ఆమెపై దాడి చేసింది. దీంతో ఆమెకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు కుక్కలను చెదరగొట్టడంతో అవి పారిపోయాయి. ఈ సంఘటనతో స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. వెంటనే మున్సిపాలిటీ కమీషనర్ ప్రసన్నరాణికి విషయం తెలుపగా వెంటనే స్పందించి మున్సిపాలిటీ సిబ్బందిని సంఘటనా స్థలానికి పంపించింది. వారు అట్టి కుక్కను చాకచక్యంగా వ్యవహరించి పట్టుకోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. కుక్కను జిల్లాకేంద్రం సమీపంలో ఉన్న జంతువుల జనన నియంత్రణ కేంద్రానికి తరలించారు. కుక్కలను పట్టుకున్న మున్సిపాలిటీ మేనేజర్ శ్రీధర్, శానిటైజర్ ఇన్‌స్పెక్టర్ దండె శ్రీహరి, సిబ్బందిని స్థానికులు అభినందించారు.

## విఓఏల సమ్మెకు కాంగ్రేస్ మద్దతు

**గార్ల, ఏప్రిల్19 ప్రభాతవార్త:**

న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతు రిలే నిరాహారదీక్షలు చేస్తున్న ఐకెపి విఓఏలకు మండల కాంగ్రేస్‌పార్టి మద్దతు ప్రకటించింది. బుధవారం కాంగ్రేస్‌పార్టి వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్ ఆద్వర్యంలో జాతీయస్రీశక్తి అవార్డు గ్రహిత శంషాద్‌బేగం, నాయకులతో కలిసి శిభిరాన్ని సందర్శించి పూలమాలలు వేసి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఐకెపి విఓఏలు ఏళ్ళతరబడి సక్రమంగా విధులు నిర్వహిస్తు సేవలందిస్తున్నారని, కాని చాలీచాలనీ జీతాలతో కుటుంబాలు గడవక దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విఓఏలకు 26వేలు వేతనాలు పెంచాలని, భీమాసౌకర్యం, ఉద్యోగభద్రత కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి వారి న్యాయమైన డిమాండ్లను



తక్షణమే పరిష్కరించాలని, ప్రభుత్వం డిమాండ్లను పరిష్కరించేంత వరకు కాంగ్రేస్‌పార్టి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు జవహార్‌లాల్‌నెహ్రు, దీకొండరాము, బాపనపల్లి సుందర్, నానిగౌడ్, రామునాయక్, గుగులోత్ హరి, హరిలాల్‌నాయక్, అస్మత్, మహిళా నాయకురాలు బాణోత్‌కమల, మెరుగు వినోద, తదితరులున్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత



**గార్ల, ఏప్రిల్19 ప్రభాతవార్త:**

ఇటివల పెద్దకిష్టాపురం గ్రామంలో ఆరోగ్యపరిస్థితి విషమించడంతో ఉరివేసుకొని మృతి చెందిన యువకుడు హాలావత్ మంగిలాల్ కుటుంబానికి బహుజన సమాజ్‌పార్టి గార్ల,బయ్యారం మండల అద్యక్షులు అజ్మీర వెంకన్న బియ్యం అందించారు. బుధవారం బిఎస్పి నాయకులతో కలిసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి, కుటుంబానికి 25కేజిల బియ్యాన్ని అందించారు. పేదకుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపి ధైర్యంగా ఉండాలని మనోధైర్యం అందించారు. ఈకార్యక్రమంలో పార్టి మండల కార్యాలయం మండల అద్యక్షులు వెంకన్న, సంతోష్, జీవన్, బాలకుమార్, చరణ్, వెంకి, రాములు, మోహన్, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## నష్టపరిహారం అందించాలి



**తొర్రూరు రూరల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త**

మోసగించిన విత్తన కంపెనీ నుండి నష్టపరిహారం ఇప్పించాలని వినియోగదారుల ఫోరం ఇంచార్జ్ వింజమూరి సుధాకర్‌కు బాధిత రైతు షేక్ జానీ పిర్యాదు చేశారు. బాధితుని కథనం ప్రకారం.. 2022నవంబర్‌లో మహబూబాబాద్‌లోని ఆగ్రోస్ రైతుసేవా కేంద్రంలో గంగోత్రి విత్తన కంపెనీకి చెందిన వడ్లు కొనుగోలు చేశానని కంపెనీ ప్రతినిధులు ఎకరాకు 32బస్తాల దిగుబడి వస్తుందని నమ్మబలికారని అన్నారు. మోసపూరిత ఆశచూపి నకిలీ విత్తనాలు అంటగట్టిన కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరారు. గంగోత్రి కంపెనీకి నోటిసులు పంపి కంపెనీ నుంచి నష్టపరిహారం అందేలా చేస్తామని డిసిఐసి ఇంచార్జ్ సుధాకర్ తెలిపారు.




## రైతులకు అండగా ప్రభుత్వం: కమల్‌రాజు



**ఎర్రుపాలెం ప్రభాతవార్త:**

ఎర్రుపాలెం మండలం పెద్దగోపవరం గ్రామం నందు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా కమల్‌రాజు మాట్లాడుతూ.. ఆరుకాలం కష్టపడి రైతు నష్టపోకుడదు అనే ఉద్దేశంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకి మనమందరం, రైతులు అందరూ అండగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో విజయభాస్కర్‌రెడ్డి, మధుర మార్కెట్ కమిటీ మాజీ



చైర్మన్ సేవా రామకృష్ణ, ఎంపీపీ దేవరకొండ శిరీష, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పంపి సాంబశివరావు, వైస్ ఎంపీపీ రామకోటయ్య, ఎంపీటీసీలు సంక్రాంతి కృష్ణారావు, సద్గురు షేక్, మౌలాలి సర్పంచ్ పురుషోత్తం రాజు, మొగిలి అప్పారావు, శివాజీ, మండల యువజన అధ్యక్షులు కొండేపాటి సాంబశివరావు, దేవరకొండ రవి, కత్తి రవి, ప్రకాష్, భాస్కర్, పవన్, టీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు పులి శిరీష, మధుసూదన్‌రెడ్డి, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరైనారు.

## బండి సంజయ్‌ని విమర్శించే హక్కు కవితకు లేదు

**మరిపెడ, ఏప్రిల్19, ప్రభాతవార్త**

బిజెపి పార్టీ రాష్ట అధ్యక్షుడు బండి సంజయ్‌ని విమర్శించే నైతిక హక్కు మహబూబాబాద్ ఎంపి మాలోతు కవితకు లేదని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్‌గౌడ్ అన్నారు. ఎంపి కవిత తండ్రి ఎమ్మెల్యే రెడ్యానాయక్ నియోజకవర్గాన్ని ఏవిధంగా అభివృద్ధి చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడ పూర్ణచందర్‌రెడ్డి, బింగి రమేష్, భూక్య కాంతమ్మ, జనార్ధన్ పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గానికి ఆలయ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలి

**కురవి, ఏప్రిల్19, ప్రభాతవార్త**

దళితుల పట్ల కులవివక్ష వీడి ఎస్సి సామాజిక వర్గానికి ఆలయ కమిటీ చైర్మన్ పదవి ప్రకటించాలని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం కురవి వీరభద్ర ఆలయం ముందు ధర్నా నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఈ విషయంపై స్పందించకపోవడం వారి ఆహంకారినికి నిదర్శనం అన్నారు. ఇంతవరకు ఎస్సిలకు ఒక్కసారి కూడా ఆలయ చైర్మన్ పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఎస్సిలకు చైర్మన్ పదవి వచ్చేంతవరకు పోరాడుతామని లేనిపక్షంలో పోరాటాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

## కోళ్లఫాంలో రేషన్‌బియ్యం పట్టివేత

**కురవి, ఏప్రిల్19, ప్రభాతవార్త**

మండలంలోని మొద్గులగూడెం శివారు కోళ్లఫాంలో అక్రమంగా నిల్వ ఉంచిన 50బస్తాల రేషన్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకొని స్వాదీనం చేసుకున్నారు. సిరోలు ఎస్సై నరేష్ కథనం ప్రకారం.. కోళ్లఫాంలో రేషన్‌బియ్యం నిల్వ ఉంచారనే విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించి బియ్యాన్ని స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.




## దళిత హక్కుల పోరాట సమితి అధ్యక్ష, సంయుక్త కార్యదర్శులకు సన్మానం

*కొత్తగూడెం, ఏప్రిల్ 19 - ప్రభాతవార్త:*



రుద్రంపూర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో రాష్ట్రస్థాయిలో దళిత హక్కుల పోరాట సమితి అద్యక్షుడు, సంయుక్త కార్యదర్శులుగా ఎంపికైనందుకు సలిగంటి శ్రీనివాస్, బందెల నర్సయ్యలను బుధవారం ఘనంగా సన్మానించారు. రుద్రంపూర్ సర్పంచ్ గుమ్మడి సాగర్ అధ్యక్షతన శాలువ కప్పి సన్మానించారు. పదవులు అదిరోహించినందుకు గాను కుల మత పార్టీలకు అతీతంగా వారికి గౌరవించడం సన్మానం చేయడం మంచి పరిణామంగా భావించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాసూరి శంకర్, రవీందర్, చిలక రాజయ్య, గౌస్, ధరావత్ నాగమణి, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, జోసఫ్, సలిగంటి నవీన్, రాజశేఖర్, శివ, శ్రీనివాస్, కవిరాజు, నాగుల శంకర్, చిన్ని, చిరంజీవి, రమేష్, రవి, సాయిలు, దుర్గాసింగ్, మురళి, నర్సి, నాగభూషణం, సీడీ రమేష్, రాజు, వెంకటేశ్వర్లు, హరీష్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద పాఠశాల 10వ వార్షికోత్సవం

*ములకలపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని జగన్నాధపురంలో శ్రీవివేకానంద పాఠశాల 10వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎస్సై సాయి కిషోర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. విద్యతో కూడిన విలువలతో ఉన్న విద్యను ప్రాథమిక దశలో అందించినప్పుడే పిల్లల ఉజ్వల భవిష్యత్‌కు సార్ధకత ఉంటుందన్నారు. పిల్లలు ఏ మార్గంలో పయనిస్తున్నారన్నది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని, చెడుదోవ పట్టకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన పలు సాంస్కతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ఎస్సైను పాఠశాల యాజమాన్యం శాలువాతో ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు సున్నం ప్రసాద్, కేరళ రామ్మోహనరావు, కోఆప్షన్ సభ్యులు షేక్ జబ్బార్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గ్రామీణ వైద్యుల సేవలు వెలకట్టలేనివి

**- మానవతా దృక్పదంతో వైద్య సేవలు అందించాలి**

**- గమన్ ఆస్పత్రి చైర్మన్ యర్రంశెట్టి నందకిషోర్**

*పాల్వంచ, ఏప్రిలన 19 - ప్రభాతవార్త:*



గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల సేవలు వెలకట్టలేనివని హైదరాబాద్ గమన్ ఆస్పత్రి చైర్మన్ యర్రంశెట్టి నందకిషోర్ అన్నారు. బుధవారం పాల్వంచ మండలం పెద్దమ్మగుడి ప్రాంగణంలో ఓ ఫంక్షన్ హాల్లఓ గ్రామీణ వైద్యులకు అధునాతన ప్రాథమిక వైద్య చికిత్స పై జిల్లాస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే గ్రామీణ వైద్యులే ఆ ప్రాంత ప్రజల దేవుళ్లుగా భావిస్తారన్నారు. మానవతా దృక్పదంతో ఆ ప్రాంత ప్రజల దేవుళ్లుగా భావిస్తారన్నారు. మానవతా దృక్పదంతో తమ వైద్య సేవలను మరింత విస్త్రతపర్చాలన్నారు. వైద్యులంటే తమ వైద్య సేవలను మరింత విస్త్రతపర్చాలన్నారు. వైద్యులంటే ప్రజల ప్రాణాలకు భరోసా ఇచ్చి ప్రాణదాతలు వారేనన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ నర్సింహులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు బి.వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రభ రీజినల్ మేనేజర్ పసునూరి రమేష్, జిల్లా నలుమూలల నుంచి హాజరైన ఆర్ఎంపీలు, పీఎంపీ వైద్యులు పాల్గొన్నారు.

## బీజేపీ హటావో... దేశ్‌కి బచావో

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

*సుజాతనగర్, ఏప్రిల్ 19 - ప్రభాతవార్త:*



బీజేపీ ప్రభుత్వాన్ని పారద్రోలేందుకు ప్రతిపక్షాలు ఏకతాటి పైకి వచ్చి దేశాన్ని రక్షించుకుందామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. బీజేపీ హటావో... దేశ్‌కి బచావో అనే నినాదంతో పోరుయాత్ర ప్రారంభించారు. పోరుయాత్ర మండలంలోని దేగల మడుగు వద్ద ప్రవేశించి మండల కేంద్రానికి చేరుకుంది. ముందుగా నాయకులగూడెంలోని రావి నారాయణరెడ్డి, కొమారి రామయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బైక్ రానయలీలు నిర్వహించారు. మోడీ ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు అమ్ముడుపోయి ప్రజలను విస్మరిస్తున్నారని మండిపడానదరు. సాయుధ పోరాటంతో ఎర్రజెండా ఈ ప్రాంతంలో నిప్పులు చెరిగిందన్నారు. దేశాన్ని అమ్మే మోడిని పారద్రోలే వరకు వదిలేసే లేవన్నారు. ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో గ్యాస్ ధర రూ.500 ఉంటే తెలంగాణలో రూ.1200 ఉందని, ఇది ఎంతదారుణమో అని అన్నారు. ఈ కార్యక్రమంలో నరాటి ప్రసాద్, రామనాథం, భూక్యా దస్రు, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులు రోగుల సమస్య సకాలంలో గమనించగలగాలి

*ములకలపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :*



గ్రామీణ వైద్యులు రోగుల సమస్యను సకాలంలో గమనించగలిగినప్పుడే వారికి వైద్యం అందుతుందని హైదరాబాద్‌లోని ప్రముఖ గమన్ ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ నందకిషోర్ అన్నారు. బుధవారం ములకలపల్లి వచ్చిన ఆయన గ్రామీణ వైద్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఎంపీ సహాయక సంఘం జిల్లా అధ్యక్షులు బీవీఆర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేషెంట్ల సమస్యను ఎలా గమనించాలో, ప్రాణాపాయం కాకుండా ప్రథమ చికిత్స ఎలా అందించాలో, వారికి వచ్చిన ఆపదను బట్టి వారికి ఉపయోగపడాలో వివరించారు. వివిధ వ్యాధులకు సంబంధించిన వీడియోలు చూపుతూ వాటి పరిస్థితులను వివరిస్తూ అవగాహన కల్పిం చారు. అనంతరం గ్రామీణ వైద్యులు శాలువాతో ఆయ న్ను సత్కరించారు. ఈ కార్య క్రమంలో గ్రామీణ వైద్యులు సీహెచ్.గోపి, ఎస్‌కె.రఫీ, కె.రాము, ఇనుకుర్తి రాము, ఎం.నవీన్, బి.నాగేంద్ర, డి.సత్యం, రమేష్, సుబ్రమణ్యం, హరిబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు ఉద్యమం ఆగదు

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

*చండ్రుగొండ, ఏప్రిల్ 19 - ప్రభాతవార్త:*



రానున్న ఎన్నికల్లో మోడీని గద్దెదించే వరకు దేశ వ్యాప్తంగా ఉద్యమం ఆగదని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాపోరు యాత్ర బుధవారం చండ్రుగొండ చేరుకుంది. ఈ సందర్భంగా జరిగిన సభలో సాబీర్‌పాషా మాట్లాడుతూ... ధరల నియంత్రణలో కేంద్రం పూర్తిగా విఫలమైందన్నారు. అధికారంలోకి వచ్చేనాటికి ఉన్న గ్యాస్, పెట్రో ధరల రేట్లు ప్రస్తుత రేట్లతో పోల్చి చూస్తే భాజపా పనితీరు అర్థమైపోతుందన్నారు. రాష్ట్రంలో పోడు సాగుదారులందరికీ పోడుపట్టాలివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు భాస్కర్‌రావు, గార్లపాటి రామనాథం, జడ శ్రీను, కేశవ రావులు పాల్గొన్నారు. సీపీఐ చేపట్టిన ప్రజాపోరు యాత్రకు సీపీఎం పార్టీ నాయకులు రామిశ్రెట్టి వేణు, రాయి, రాజా, వెంకటేశ్వర్లు, టీడీపీ మండల అద్యక్షుడు సత్యనారాయణ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# ప్రజలకు మంచినీరు అందించలేని ఎమ్మెల్యే రాజీనామా చేయాలి

**- కిన్నెరసాని మంచినీటిని ప్రతీరోజు సరఫరా చేయాలి**

**- ప్లకార్డులతో బీఎస్పీ ఆధ్వర్యంలో నిరసన**



కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 19 - ప్రభాతవార్త: ప్రజలకు మంచినీటిని అందించలేని ఎమ్మెల్యే వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, కిన్నెరసాని మంచినీటిని ప్రతీరోజు సరఫరా చేయాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. బీఎస్పీ ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో ప్లకార్డులతో నిరసన తెలిపారు. వారం రోజులుగా కొత్తగూడెం ప్రజలు తీవ్ర నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే దాన్ని పరిష్కరించాలని కోరారు. ప్రజల సమస్యలు పరిష్కారానికి పుట్టినట్లు, తనకు తాను అపర భగీరథుడిగా చెప్పుకునే వనమా వారం రోజుల నుంచి పట్టణంలో తీవ్రస్థాయి మంచినీటి ఎద్దడి ఉంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రజల కనీసం అవసరమైన తాగునీటి సమస్యలు కూడా పరిష్కరించలేని ఎమ్మెల్యే వనమా తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కోట్ల రూపాయలతో చేపట్టిన కిన్నెరసాని మంచినీటి పథకం వనమా కుటుంబం చేసిన అతి పెద్ద అవినీతి కుంభకోణమని విమర్శించారు. నీటి ఎద్దడి రోజురోజుకు తీవ్రమవుతుందని, రానున్న మే, జూన్ మాసాల్లో పరిస్థితులు మరింత చేయి దాటిపోయే పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు కనీస అవసరాలు అయినటువంటి తాగునీటి సౌకర్యం కల్పించలేని నిస్సహాయ , దౌర్భాగ్య స్థితిలో బీఆర్ఎస్ సర్కార్ ఉందని ఆక్షేపించారు. సమస్యలను గాలికి వదిలేసి ఆత్మీయ సమ్మేళనాలు, ఇఫ్తార్ విందులు, సన్మానాలకే ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్‌పర్సన్, పాలకవర్గం అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. నీటి సమస్య పరిష్కారం కాకపోతే ఎమ్మెల్యే చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని మహిళలతో కలిసి అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గందం మల్లికార్జున్, రాజేందర్, మాలోత్ వీరు నాయక్, శారద, లక్ష్మీ, సుభద్ర పాల్గొన్నారు.




## ధన్‌బాద్ పంచాయతీలో కంటి వెలుగు శిబిరం

చుంచుపల్లి, ఏప్రిల్ 19 - ప్రభాతవార్త:



మండలంలోని ధన్‌బాద్ పంచాయతీలో సర్పంచ్ బానోత్ రాందాస్ అధ్యక్షతన కంటివెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీపీ బదావత్ శాంతి పాల్గొని ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ప్రతీ ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, ఉప సర్పంచ్ రవి, సెక్రటరీ, వార్డు మెంబర్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## జీకేవోసీలో వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

కొత్తగూడెం, ఏప్రిల్ 19 - ప్రభాతవార్త: ఏరియా ఎస్వోటు జీఎం, జీకేవోసీ పీవో శ్రీరమేష్ ఆదేశాల మేరకు వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలలో భాగంగా బుధవారం కంపెనీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అరుంధతి ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. వేసవిలో తరచూ మంచి నీటిని తాగాలని, తెల్లని దుస్తులు ధరించాలని, డీప్ ఫ్రైలు మానుకోవాలని అన్నారు. వడదెబ్బ తగిలినప్పుడు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. గని మేనేజర్ ఎస్ఎస్ఆర్ మురళి మాట్లాడుతూ... వేసవి కాలంలో తీసుకునే జాగ్రత్తల్లో భాగంగా అందరికీ తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లనరు అందుబాటులో ఉంచామని, మట్టి పాత్రలను ఏర్పాటు చేస్తున్నామని, తట్టీసలను హెచ్ఈఎంఎంలపై వేసానతమని, అదే విధంగా ఇంటర్నల్ షెల్టర్లలో తగు జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఈ కరీముల్లా, సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాసరావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రవణ్‌కుమార్, సీఎంవోఏఐ సెక్రటరీ వీరన్న, పిట్ సెక్రటరీ నాగరాజు పాల్గొన్నారు.



## పాల్వంచ శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 19 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణంలోని కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పట్టాలు, ధృవ పత్రాలను అందేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. తమ పాఠశాలలో యూకేజీలో నిర్వహించిన కార్యక్రమాలను సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి అభినందించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, డీన్ నాగేశ్వరరావు, ప్రీ స్కూల్ ఇంచార్జి శిరీష, సీ ఇంచార్జి నరేష్, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వీరిని చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఆర్ఐ జయప్రకాష్‌లు అభినందించారు.

## చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తిపై పోక్సో కేసు నమోదు

జూలూరుపాడు, ఏప్రిల్ 19 - ప్రభాతవార్త: మండలంలోని కాకర్ల గ్రామానికి చెందిన ఐదేళ్ల చిన్నారి అంగన్‌వాడీ స్కూల్ ముందు ఖాళీ ఆవరణలో ఆడుకోవడానికి పంపగా ఈ నెల 16వ తేదీన ఐదేళ్ల చిన్నారిపై అదే గ్రామానికి చెందిన సిరికొండ మోహన్ అనే అతను చేయి పట్టుకొని స్కూల్ బాత్‌రూంలోకి తీసుకెళ్లాడు. గట్టిగా అదిమి పట్టుకున్నాడని, ఇబ్బందులకు గురి చేయుమండగా అక్కడి నుంచి తప్పించుకొని వచ్చి తర్వాత రోజు మైనర్ బాలిక జరిగిన విషయం తమకు తెలియజేసింది. వారు స్టేషన్‌కు వచ్చి అంగన్‌వాడీ స్కూల్‌లో స్వీపర్‌గా పనిచేస్తూ తన కూతురిని ఇబ్బందులకు గురి చేసిన మోహన్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఎస్సై గణేష్ పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా మంత్రి పువ్వాడ జన్మదిన వేడుకలు

**- అనాథ శరణాలయంలో అన్నదానం**

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 19 - ప్రభాతవార్త:



రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సత్యసాయి పిల్లల, వృద్ధుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. బీఆర్ఎస్ నాయకుడు, జిల్లా పువ్వాడ యూత్ అధ్యక్షుడు బీమా శ్రీధర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. మంత్రి నాయకత్వంలో జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని, ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దామోదర్, రావి రాంబాబు, అరుణ్, రాజేష్, అశోక్, శివ, విజయ్, గోపి, రవీందర్, పవన్, సురేష్‌రెడినద, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాకు విశేష స్పందన

**- 780 మంది హాజరు... 489 మందికి నియామక పత్రాలు**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 19 - ప్రభాతవార్త: జిల్లా ఉపాధి కల్పన అధికారిణి వేల్పుల విజేత ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఎల్అండ్ టీ కంపెనీ వారు ఈ జాబ్‌మేళాలో పాల్గొన్నారు. ఐటీఐ, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, వెల్డర్, సివిల్ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులు 780 మంది హాజరు కాగా 489 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. వారికి నియామక పత్రాలను అందించారు. ఎంపికైన వారికి చెన్నైలో మూడు నెలల పాటు శిక్షణ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్, సిబ్బంది చంద్రమోహన్, శోభన్‌బాబు, రమేష్, బుచ్చిబాబు, యాకయ్య, రాజు, అంబేద్కర్, కుమారి పాల్గొన్నారు.




# ఐకేపీ వీవోఏల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**- వీవోఏలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి**

**- పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గద్దల రమేష్**



పాల్వంచ, ఏప్రిల్ 19 - ప్రభాతవార్త: ఐకేపీ వీవోఏల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి రూ.26 వేలు వేతనం ఇవ్వాలని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పాల్వంచ తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన ఐకేపీ వీవోఏల నిరవధిక సమ్మె బుధవారం మూడవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మద్దతు తెలిపిన ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ఐకేపీ వీవోఏలు ఈ సమ్మె చేయడానికి ప్రభుత్వమే కారణం అని, సమస్యలు పరిష్కరించాలని వారు ఇప్పటికే అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించడం లేదని అన్నారు. ప్రభుత్వం వీవోఏలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా పనిభారం విపరీతంగా పెంచిందని విమర్శించారు. ఆన్‌లైన్ రిపోర్టులు, ఆఫ్‌లైన్ మీటింగ్, ప్రభుత్వ సర్వేలతో పాటు అనేక పనులు చేస్తూ ప్రజలకు, బ్యాంకులకు మధ్య వారధిగా ఉంటూ కోట్ల రూపాయలు ప్రజలకు బ్యాంకుల నుంచి ఇప్పిస్తూ తిరిగి రికవరీ చేస్తున్నప్పటికీ వారికి జీతాలు పెంచడానికి ఈ ప్రభుత్వానికి చేతులు రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మధు, గిరి ప్రసాద్, శ్రీకాంత్, కిరణ్, రామకృష్ణ, అశోక్, రవి, భవానిలు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

*ఖమ్మం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:*



జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల ఇసీఐఎల్ నుండి వచ్చిన 2197 ఈవీఎంలలో ఒక ఈవీఎం పనిచేయకపోవడంతో అట్టి ఈవీఎంను తిరిగి పంపించేందుకు గాను గోడౌన్‌ను తెరవడం జరిగిందన్నారు. ఈవీఎంలను పరిశీలించి, వచ్చిన ఈవీఎంల కూర్పును మంచిగా పేర్చి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా అగ్నిమాపక యంత్రాల తనిఖీని చేస్తుండాలని, భద్రతాపరంగా పటిష్ట చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధికా గుప్తా, జెడ్పీ సీఈవో అప్పారావు, కలెక్టరేట్ ఎలక్షన్ సూపరింటెండెంట్ రాంబాబు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహకానికి చర్యలు చేపట్టాలి

### - కలెక్టర్ వి.పి. గౌతమ్

*ఖమ్మం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:*



జిల్లాలో ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహకానికి అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం ఐడీఓసీలోని కలెక్టర్ చాంబర్‌లో అధికారులతో గోద్రెజ్ కంపెనీచే తలపెట్టిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి స్థల కేటాయింపుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లాభదాయకంగా ఆయిల్ పామ్ సాగుకు రైతులు మళ్లేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 11,551 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నట్లు, జిల్లాలో గోద్రెజ్ కంపెనీ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ, రిఫైనరీ, నర్సరీ, సీడ్ ఉత్పత్తికి స్థల కేటాయింపుకు కోరినట్లు తెలిపారు. ఇందుకోసం కొణిజర్ల మండలంలో స్థల సేకరణకు చర్యలు చేపట్టాలని, ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూచ, ఏడీ సర్వే అండ్ ల్యాండర్ రికార్డ్స్ శ్రీనివాసులు, కొణిజర్ల తహశీల్దార్ సైదులు, కలెక్టరేట్ డిటి రంజిత్, గోద్రెజ్ కంపెనీ జీఎం చావా వెంకటేశ్వరరావు, డీజీఎం హెచ్.ఆర్. నాగ ప్రవీణ్, అధకారులు తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా ప్రభావిత గ్రామాలలో ముందస్తు రక్తపూతల సేకరణ

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



రాష్ట్ర వ్యాప్తంగా మలేరియా ప్రభావిత జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ అదేశానుసారం జిల్లా వైధ్యాధికారి, మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ సూచనలతో పీహెచ్‌సీ ఎంపీ బంజర బూర్గంపహాడ్ మండల పరిధిలో గల మలేరియా ప్రభావిత ప్రాంతాలైన కృష్ణసాగర్, ఎసీ కాలనీ, ఎస్టీ కాలనీ, బత్తులనగర్, ఊర్లదోశపాడు, దేవయాయగుంపు, సింగారం, ఎద్దులచీరువు, గోపాలపురం, గోదావరమ్మకాలనీ, లక్ష్మయ్యగుపంఉ, మొదలగు మొత్తం 11 గ్రామాలలో ఈనెల 17వ తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రామంలో ఉన్న మొత్తం జనాభా అందరికి ముందస్తు చర్యలో భాగంగా అందరి వద్ద నుండి రక్తపూతలు సేకకరించడం జరిగింది. ఆర్‌డీజే పరీక్షలు కూడా చేయడం జరిగింది. ఇప్పటి వరకు సుమారు 1684 రక్త పూతలు సేకరించగా ఎటువంటి మలేరియా కేసులు నమోదు కాలేదు అని, ఎసిమటామాటిక్ ట్రిటీమ్మేంట్‌లో భాగంగా పీహెచ్‌సీ బంజర్ డాక్టర్ స్పందన్ ఆధ్వర్యంలో ఎస్‌వీఓ బి.జీమ, హెచ్ఎస్ బీ.వీ.వీ రమణమూర్తి, హెల్త్ అస్టావ్క్ బృందంగా ఏర్పడి రక్తపూతలు సేకరించడం జరుగుతుంది. ఆశాలు, ఏఎన్ఎంలు కూడా పాల్గొన్నారు.

## విద్యార్థులపై తల్లిదండ్రుల తరువాత ఎక్కువ ప్రేముండేది ఉపాధ్యాయులకే

### -ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్

*భద్రాచలం ప్రభాతవార్త:*



గిరిజన విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది, విద్యార్థులను కొట్టినా, తిట్టినా, దండించిన మరల వారిని తల్లిదండ్రుల కంటే ఎక్కువగా ప్రేమించేది ఉపాధ్యాయులేనని, అటువంటి విద్యార్థుల భవిష్యత్తు కోసం మనమందరం కలిసికట్టుగా ఉండి వారికి



విద్యాబుద్ధులు నేర్పించాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి(జనరల్), ఇన్చార్ ఆర్‌సీఓ(గురుకులం) డేవిడ్‌రాజు అన్నారు. బుధవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఈఎంఆర్ఎస్ ఖమ్మం రీజియన్ ఆపరేషన్ ఓరియంటేషన్ ప్రోగ్రాంలో ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాల్, టీచర్లకు సీబీఎస్ఈ ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన టీచర్లకు కొన్ని సూచనలు ఇస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీష్ పాఠశాలలుగా కన్వెర్ట్ చేసినందున గిరిజన విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్టుపై మక్కువ ఉండేలా సంబంధిత ఉపాధ్యాయులు ఓరియంటేషన్ శిక్షణలలో శిక్షకులు అందిస్తున్న మెలకువలను, ప్రత్యేక దృష్టితో పూర్తిస్థాయిలో అర్థం చేసుకొని మనం నేర్చుకున్నది పిల్లలకు ప్రోత్సహించి వారికి నేర్పించి మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని అన్నారు. చదువు అనేది ప్రతి ఒక్కరికి ముఖ్యమైన ఆయుధమని, ఇన్ని రోజులు విద్యార్థులు ఎక్కువ శాతం తెలుగు సబ్జెక్టులపై ఆధారపడి ఉంటారని, ఇంగ్లీషు అనేది అంత తొందరగా అవగతం చేసుకోలేరు కావున వారి యొక్క మేధాశక్తిని గుర్తించి ప్రతి విద్యార్థికి ఇంగ్లీష్ భాషపై కోరిక కలిగేలా సంబంధిత ఉపాధ్యాయులు వారిని ప్రేరేపించి, ఇంగ్లీష్ పాఠ్యాంశంలో ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది భవిష్యత్తులో వారికి మార్గదర్శకులుగా ఉంటూ ప్రతి పాఠశాలలో మొదటి ర్యాంకు వచ్చేలా ప్రతి ఉపాధ్యాయుడు చూడాలని అన్నారు. పాఠశాల ప్రారంభం కాగానే ప్రతి పాఠశాలలో ఏ అంశమైనా ఉపాధ్యాయులు పిల్లలతో ఇంగ్లీషులోనే మాట్లాడే విధంగా వారికి తర్ఫీదు ఇచ్చి ఎటువంటి భయం లేకుండా ఇంగ్లీషులో మాట్లాడే విధంగా చూడాలని అన్నారు. విద్యార్థులకు ఇంగ్లీష్ భాషలో నైపుణ్యం వచ్చిందని తెలవాలంటే ప్రతి నెల యూనిట్ టెస్ట్‌లు ఇంగ్లీషులోనే నిర్వహించాలని, వారికి వచ్చిన మార్కుల ఆధారంగా ఎవరైతే విద్యార్థులు ఇంగ్లీష్‌లో ప్రావిణ్యత చూపెడితే వారితో ఇంగ్లీషు భాషలో బలహీనంగా ఉన్న పిల్లల చేత ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని కూడా ఇంగ్లీష్‌పై పట్టు సాధించేలా సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అలాగే ప్రతిరోజు సబ్జెక్టు టీచర్లు బోధించిన పాఠాలను విద్యార్థులు ఏ విధంగా అర్థం చేసుకున్నది. సాయంత్రం పూట ఆటవిడుపుగా ప్రతి ఒక్క విద్యార్థిని సెబ్జెక్టుకు సంబంధించిన అంశాలు ఇంగ్లీషు లోనే అడగి తెలుసుకుని, వారికి ఇంగ్లీష్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఉండాలని, అందుకు ఉపాధ్యాయులందరూ సమిష్టి కృషితో పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా ఎదిగేలా చూడాలన్నారు. అనంతరం వివిధ కళాశాల ప్రిన్సిపాల్‌లు ఇంగ్లీష్ సబ్జెక్టు సంబంధించిన అంశాలు పవర్ ప్రజెంటేషన్ ద్వారా ఉపాధ్యాయులకు తెలియ జేశారు. నవోదయ పాఠశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ జి.కృష్ణారావు, యటపాక ప్రిన్సిపాల్ టి.లక్ష్మీ రాజ్యం, ఇన్చార్జి వైస్ ప్రిన్సిపాల్ ఎంఎస్. రాంబాబు, పిజిటి భాస్కరాచారి, కంప్యూటర్ టీచర్ హరికృష్ణ, ఈఎమ్ఆర్ ఎస్ ప్రిన్సిపాల్‌లు శకుంతల, సంధ్య, స్వర్ణలత, భద్రయ్య, వీరస్వామి, నాగేశ్వరరావు, రాజేశ్వరరావు, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25న ఆత్మారాముని కళ్యాణం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీఆత్మారామచంద్రస్వామి వారి కళ్యాణం ఈ నెల 25వ తేదీ మంగళవారం నిర్వహించనున్నట్లు దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీశోభకృత నామ సంవత్సర వైశాఖ శుద్ధ పంచమి రోజున ఈ నెల 25వ తేదీ ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు అభిజిత్ శుభలగ్నమందు దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీసీతా ఆత్మరామచంద్రస్వామి వారి దేవాలయ ప్రాంగణంలో మంగళవారం వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కళ్యాణానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని దేవాలయ ఈవో జీ.సుదర్శన్ తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు వారి పనిచేసే ప్రదేశం వద్ద నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తదితర సౌకర్యాలను కల్పించాలని దుమ్ముగూడెం ఎంపీడీవో చంద్రమౌళి గ్రామపంచాయతీ సిబ్బందికి తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు వడదెబ్బ నుండి కాపాడుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూలీలకు అవగాహన కల్పించాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## నిరుపేద ముస్లిం కుటుంబాలకు సేమియా కిట్ల పంపిణీ

*ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:*

నగరంలోని 23వ డివిజన్‌లో 300 నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ సందర్భంగా సేమియా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ షేక్. మక్బూల్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అందించే రంజాన్ తోఫాతో పాటు తనవంతుగా ముందుకొచ్చి దాదాపు 10వేల రంజాన్ కిట్స్‌ను పువ్వాడ ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అందించడం జరుగుతుందన్నారు. ఇది మనందరి అదృష్టమని, రంజాన్ పండుగను ముస్లింలంతా ఆనందంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ఇలియాజ్ పాషా, షేక్. లాలా, మౌలానా అజ్జు, రహీం, బతుకమ్మ, మహేశ్వరి, లత, జ్యోతి, రాణి తదితరులు పాల్గొన్నారు.



## 20 ఏండ్లుగా సేవలందిస్తున్న పెరగని వేతనం

### -స్పెర్ ఉద్యోగులుగా గుర్తించాలని ఐకేపీ వివోఏల డిమాండ్

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో ఐకేపీ విఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మె 3వ రోజూ పూర్తి చేసుకున్నది. ప్రభుత్వ మొండివైఖరి నిరసనగా మోకాల్లపై నిలబడి గౌరవ వేతనం మాకొద్దు కనీసవేతనం కావాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్బంగా విఓఏలకు పూలదండలు వేసి సమ్మెను 3వ రోజు ప్రారంభిస్తూ సిఐటియు



మండల కన్వీనర్ బర్ల తిరుపతయ్య, విఓఏల నాయకుడు పుట్టి పాపారావు మాట్లాడుతూ.. అనేక ఎండ్లుగా అరకొర వేతనాలతో విధులు నిర్వహిస్తున్న విఓఏల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, స్పెర్ ఉద్యోగులుగా గుర్తించడంతోపాటు రూ.26వేలు కనీస వేతనం అందించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెను వివిధ రూపాల్లో ఇంకా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతి నెలా విఓఏల ఖాతాల్లో వేతనం జమ చేయాలని, జాబ్ చార్ట్‌లో లేని ఆన్‌లైన్ పనులు చేయించకూడదని స్పష్టం చేశారు. అర్హులైన విఓఏలను సీసీలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని విఓఏలందరూ బాధ్యతాయుతంగా పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ బిల్లులపై అసత్య ప్రచారం సరికాదు

- లెటర్‌హెడ్.. ఆ బిల్లులు మావికావు
- ఆ డాక్టర్లు మా ఆసుపత్రిలో పనిచేయడం లేదు
- తప్పుడులు బిల్లులు సృష్టించిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలి
- విలేకరుల సమావేశంలో శ్రీ వినాయక ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ పసుమర్తి లక్ష్మణ్‌రావు



ఖమ్మం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

సీఎం రిలీఫ్ ఫండ్ బిల్లులపై జరుగుతున్న అసత్య ప్రచారం సరైంది కాదని, తమ ఆసుపత్రి పేరుతో తప్పుడు లెటర్‌హెడ్ సృష్టించి బిల్లులు తయారు చేయడం, దానికి సబంధించిన సంబంధిత డాక్టర్‌కు మా ఆసుపత్రితో సంబంధం లేదని శ్రీ వినాయక ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ పసుమర్తి లక్ష్మణ్‌రావు అన్నారు. బుధవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ బిల్లులు తమ ఆసుపత్రి పేరుతో ఇచ్చినట్లు, గత కొంతకాలంగా ప్రచారం జరుగుతుందని, దీనిపై సెంట్రల్ క్రైమ్ స్టేషన్ అధికారులు తమ ఆసుపత్రిలో విచారణ జరిపారని తెలిపారు. వాస్తవంగా తమ ఆస్పత్రి శ్రీ వినాయక పేరుతో ఇవ్వలేదని, సంబంధిత డాక్టర్ తమ ఆసుపత్రిలో పనిచేయడం లేదని స్పష్టం చేశారు. కావాలని కొందరు శ్రీ వినాయక ఆసుపత్రి పేరు ప్రతిష్టలను దెబ్బతీసేందుకు, తమ ఆసుపత్రి లెటర్‌హెడ్ పేరుతో తప్పుడు బిల్లులు సృష్టించి అక్రమార్గంలో సీఎంఆర్ఎఫ్ బిల్లులు పొందేందుకు ప్రయత్నించిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరారు. విచారణకు వచ్చిన అధికారులకు అన్ని వివరాలు సమర్పించామని, ఆ బిల్లులకు తమ ఆసుపత్రికి ఎటువంటి సబంధం లేదన్నారు. సంబంధిత పేషెంట్ కూడా తమ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోలేదని వివరించారు. ఆ లెటర్‌హెడ్‌లో డాక్టర్ రిజిస్ట్రేషన్ నెంబర్, స్టాంపులు, సంతకాలు తమవి కావని, అటువంటి వాటికా తమ ఆసుపత్రికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తమపై అభియోగాలు మోపిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత జిల్లా అధికారులకు వేడుకున్నారు. జరిగిన పరిణామాలను జిల్లావైద్యారోగ్యశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. తమ ఆస్పత్రి బిల్లులు పారదర్శకంగా ఉంటాయని, ఎటువంటి అవకతవకలకు తావులేదని తెలిపారు. కావాలనే ఆసుపత్రి ప్రతిష్టను దెబ్బతీసే వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో రవి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా కార్బైడ్ రహిత మామిడిపండ్ల అమ్మకాలు



ఖమ్మం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్‌లో కార్బైడ్ రహిత మామిడి పండ్ల అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన ఉత్తమ రైతు బానోత్ లక్ష్మణ్ నాయక్ గత 11 సంవత్సరాలుగా మామిడిపండ్ల మేళాను కొనసాగిస్తున్నారు. జిల్లా కలెక్టర్, ఉద్యానవన శాఖ, కార్పొరేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి కార్బైడ్ రహిత మామిడి పండ్ల అమ్మకాలకు సహాయ సహకారాలు ఉండడంతో జిల్లా వాసులకు తాజా మామిడి పండ్లను అందిస్తున్నారు. ఈ సారి మార్కెట్లోకి చిన్నరసాలు, పెద్దరసాలు, బంగినపల్లితో పాటు పలు రకాలకు చెందిన మామిడి పండ్లను అమ్మకానికి ఉంచారు. కిలో ధర 80 నుంచి 100 రూపాయల వరకు ఉన్నాయని, ప్రజలకు నాణ్యమైన మామిడి పండ్లను అందించేందుకు కార్బైడ్ రహిత మామిడి పండ్లు అమ్మకానికి ఉంచామని ఉత్తమ రైతు బానోత్ లక్ష్మణ్ నాయక్ తెలిపారు.

# దాడిచేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

- తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- మా భూమి మాకు కావాలి
- విలేకరుల సమావేశంలో బాధితులు బొల్లి కొమరయ్య.. అల్లిక అంజయ్య




ఖమ్మం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

తాము కొనుగోలు చేసిన భూమిని కాజేసేందుకు తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించడమే కాకుండా తమపై బొల్లి రాములు, తొట్టి కొమరయ్య ప్రోద్భలంతో వేల్పుల వెంకన్న మరో పదిమంది తమపై దాడిచేసి హత్యాయత్నం చేశారని బాధితులు బొల్లి కొమరయ్య, అల్లిక అంజయ్య, మంద లింగయ్య, బంధు వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలోని యూపీహెచ్ కాలనీలోని సర్వే నెంబర్ 318లో గల 683 చదరపు గజాల స్థిరాస్తి భూమి తమ పేరున ఉందని, దానిని కాజేసేందుకు గత కొంతకాలంగా అనేక ప్రయత్నాలు చేస్తూ దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతూ తీవ్రంగా గాయపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూమిపై తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి వారి బినామీలకు విక్రయించినట్లు, రిజిస్ట్రేషన్ చేయించి సొమ్ము చేసుకునేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఇదే విషయమై గత నెలలో మాకు భూమిని విక్రయించిన వారి దృష్టికి తీసుకువెళ్లగా మీ దిక్కున్న చోట చెప్పుకో అని బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై చర్చించగా వాటికి సంబంధించిన భూమి విలువ ప్రకారం రూ. 16,50,000 లకు బొల్లి రాములుకి చెల్లించడం జరిగిందని, మాకు ఇవ్వాల్సిన డాక్యుమెంట్లు ఇవ్వకపోగా అవి కాలిపోయాయని అబద్ధపు మాటలు చెబుతూ తమపైనే బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇప్పటికే పోలీస్ స్టేషన్లో వారిపై ఫిర్యాదు చేయడం జరిగిందని, డబ్బులు తీసుకుని భూమిని అప్పజెప్పకుండా బెదిరింపులు, దాడులకు పాల్పడుతున్న వారిపై జిల్లా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.




# పోస్టర్‌ను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ మధుసూదన్

ఖమ్మం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:



విద్యాసంస్థల్లో సమ్మర్ క్యాంపుల నిర్వహణపై తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీచే రూపొందించిన పోస్టర్‌ను ఐడీవోసీలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమ్మర్ క్యాంప్‌లో సాంస్కృతిక, క్లాసికల్ డ్యాన్స్, థియేటర్ ఆర్ట్, బ్యూటీకేర్ పై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ క్యాంపు ఏప్రిల్ 22 నుండి మే 6 వరకు నిర్వహించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, సాంఘిక సంక్షేమశాఖ ఆర్సీవో ప్రత్యూష, కూసుమంచి సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. రమేష్‌బాబు, క్యాంప్ కోఆర్డినేటర్ పి.వి. పద్మావతి, క్యాంప్ అసిస్టెంట్ డి. మధుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# జిపిరెడ్డి స్వీట్‌షాప్‌పై ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీ

- కాలం చెల్లిన ఆపిల్ జ్యూస్ బాటిల్స్ గుర్తింపు
- కేసు నమోదు చేసిన అధికారులు

ఖమ్మం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:




ఖమ్మం మయూరి సెంటర్లోని జిపి రెడ్డి స్వీట్‌షాప్ పై ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ బుధవారం తనిఖీ చేపట్టారు. గత కొంతకాలంగా ఈ స్వీట్‌షాప్‌లో కాలం చెల్లిన మిక్స్‌డ్ ఆపిల్ జ్యూస్ ప్యాకెట్లను అమ్మకానికి పెట్టారు. ఈ వేసవికాలంలో వినియోగదారులు ఎక్కువగా శీతల పానియాలు వినియోగిస్తున్న నేపథ్యంలో షాపు నిర్వాహకులు కాలపరిమితి దాటిపోయిన ఆపిల్ మిక్స్‌డ్ జ్యూస్ ప్యాకెట్లను అమ్మకానికి పెట్టారు. దీనిని గమనించని అనేకమంది కస్టమర్లు వాటిని కొనుగోలు చేసి విక్రయిస్తున్నారు. అడ్డదారిలో సొమ్ము చేసుకుంటున్న సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పలువురు వినియోగదారులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్పందించిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ వెంటనే జిపి రెడ్డి సీట్‌షాప్ పై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కాలం చెల్లిన ఆపిల్ జ్యూస్ బాటిళ్లను గుర్తించారు. విచారణ అనంతరం నమూనాలను సేకరించి షాపు నిర్వాహకులపై కేసు నమోదు చేశారు.







# నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

**-హాజరు కానున్న ప్రభుత్వ విప్ రేగా**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 19:*

నేడు మణుగూరు మండలం విజయనగరం గ్రామం వద్ద గల శ్రీ సమక్క సారక్క గుడి ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి 1వ వార్డు నుండి 10వ వార్డు వరకు మున్సి పాలిటీ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు తదితరులు హాజరై విజయవంతం చేయాలని మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు



ముత్యం బాబు, అడపా అప్పారావులు కోరారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హాజరవు తున్నట్లు వారు బుధవారం తెలిపారు.

## దుమ్ము నివారణ చర్యలు చేపట్టాలి

**-మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్ వి.ప్రభాకర్‌రావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 19:*



మణుగూరు ఏరియాలో దుమ్ము నివారణకు చర్యలు చేపట్టాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) ఏరియా వైస్ ప్రసిడెంట్ వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన బుధవారం పీకేఓసీ-4 గని సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులతో మాట్లాడారు. విధులకు హాజరైయ్యేందుకు వచ్చే ద్విచక్రవాహన రహదారి సరిగా లేకపోవడంతో ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. ఏరియా అధికారులు వెంటనే రహదారికి మరమ్మత్తులు చేపట్టాలన్నారు. తొలుత ఉద్యోగులు అనేక రకాల సమస్యలు ఆయన దృష్టికి తీసుకురావడంతో యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్మ, శ్రీను, యాదవ్‌రెడ్డి, డేవిడ్, వెంకట్, సింగ్, వేణు, శ్రీనివాస్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## వీఓఏల సమ్మెకు బీజేపీ సంఘీభావం

*అశ్వాపురం,ఏప్రిల్19,ప్రభాతవార్త.*



తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం వీఓఏలు చేస్తున్న సమ్మె బుధవారం మూడవరోజుకు చేరింది. భరతీయ జనతా పార్టీ మండల కమిటి వీఓఏల దీక్షాశిబిరాన్ని తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు, అగ్రికల్చర్ రైస్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ కమిటిసభ్యులు ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు, ఉద్యోగులు రోడ్డెక్కి నిరసనలు తెలిపే పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి వీఓఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తాటిపాముల ఐలయ్య, బండ్ల నాగేశ్వరరావు, ఉమ్మా సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీతమ్మసాగర్ ప్రాజెక్టు అవకతవకలపై కాంగ్రెస్ ఫిర్యాదు

*అశ్వాపురం,ఏప్రిల్19,ప్రభాతవార్త.*

మండలపరిధిలోని కుమ్మరిగూడెం వద్ద రాష్ట్రప్రభుత్వం నిర్మిస్తున్న సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్మాణపనులు నిబంధనలకు వ్యతిరేకంగా వున్నాయని ఆరోపిస్తూ నేషనల్ గ్రీవెన్స్ ట్రిబ్యునల్ జారీచేసిన ఆదేశాలప్రతులను బుధవారం కాంగ్రెస్‌పార్టీ మండల కమిటి ఆధ్వర్యంలో తహశీల్దార్ మరియు ఇరిగేషన్ అధికారులకు అందజేశారు. అందులో ప్రధానంగా పర్యావరణ అనుమతులు లేవని, అటవీ హక్కులచట్టం, మైనింగ్, ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించారని, నిర్వాసితులకు పరిహారం పూర్తిస్థాయిలో చెల్లించలేదని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి పూర్తిస్థాయి అనుమతులు పొందిన తర్వాతనే నిర్మాణపలను చేపట్టాలని తెలిపారు. ఫిర్యాదుచేసిన వారిలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, బట్టా విజయ్‌గాంధీ, బచ్చు వెంకటరమణ, ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 20 ఇఫ్తార్ విందు జయప్రదం చేయాలి

**-మణుగూరు బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 19:*



ఈ నెల 20న పినపాక నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా పీవీ కాలనీలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగిందని మండలం నుండి పెద్ద ఎత్తున ముస్లీం సోదరులు హాజరై జయప్రదం చేయాలని మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు ఎండీ అబీబ్, రహీమ్, జావీద్‌పాషా, బాబ్ జానీలు కోరారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. పినపాక నియోజకవర్గ స్థాయిలో మణుగూరులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అభినందనీయమని పెద్ద ఎత్తున ముస్లీం సోదరులు తరలి రావాలని వారు కోరారు.

## వాలీబాల్ పోటీలలో విజేత గొందిగూడెం జట్టు

*అశ్వాపురం,ఏప్రిల్19,ప్రభాతవార్త.*



అశ్వాపురం లోని కొమ్ముగూడెం శ్రీరామాం జనేయ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన అశ్వాపురం- మణుగూరు మండలాల వాలీబాల్ పోటీలు మంగళవారం రాత్రి ముగిశాయి. 32టీంలు పాల్గొన్న ఈ పోటీలలో ప్రధమస్థానం గొందిగూడెం, ద్వితీయస్థానం మణుగూరు, తృతీయస్థానం మిట్టగూడెం గురుకుల డీగ్రీ కళాశాల, నాల్గవస్థానంలో కొమ్ముగూడెం స్పెషల్ టీం నిలిచాయి. ప్రధమబహుమతి 10116 రూపాయలు ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, ద్వితీయ బహుమతి 5116రూపాయలు కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజక వర్గ కో ఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు, తృతీయ బహుమతి 3116రూపాయలు పాపారావు, నాల్గవ బహుమతి 1000రూపాయలు అందజేశారు.

## వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

*పర్వతగిరి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త*

పర్వతగిరి మండల పరిధిలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్‌రావు డిమాండ్ చేశారు. మండల పరిధిలో గత పది రోజుల నుండి కోతలు మొదలుపెట్టి నా కానీ ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం సిగ్గు చేటు అని ప్రజలను ఏదో వైపు మళ్లిస్తూ వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అదేశించి వారం రోజులు అయినా గాని ఇప్పటి వరకు దిక్కుమొక్కు లేదని ఎద్దేవ చేశారు. అలాగే మొక్కజొన్న కొనుగోలు ఉప కేంద్రాలను ప్రారంభించుటలో శ్రద్ధ లేదన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, పంచాయతీ రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇప్పటికైనా రైతుల క్షేమం కోసం ఒకటి రెండు రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## మహిళా సంఘాల సభ్యులను సన్మానించిన బ్యాంక్ అధికారులు

*రాయపర్తి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త*



మండలంలోని వెంకటేశ్వరపల్లి సర్పంచ్ గూబ యాకమ్మ ఆధ్వర్యంలో పద్మావతి మహిళా పొదుపు సంఘం సభ్యులు ఎస్‌బిఐ వర్ధన్నపేట బ్యాంకు నుండి 20 లక్షల నగదు రుణముగా పొంది ప్రతి నెల ఏడో తేదిన 63వేల చొప్పున కిస్తీలను సమర్ధవంతంగా చెల్లించినందుకు బుదవారం గ్రామ పంచాయతీ ఆవరణంలో ఎస్‌బిఐ వర్ధన్నపేట బ్యాంక్ మేనేజర్ అజ్మీర బంగారయ్య, ఫీల్డ్ ఆఫీసర్ జగదీష్ ఉత్తమ పనితీరును కనబరిచిన మహిళా సంఘ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంద సునీత, గ్రామ మహిళా సంఘం అధ్యక్షులురాలు ఏసిరెడ్డి మమత, మహిళా సంఘం కార్యదర్శి బత్తుల నర్సయ్య, వార్డు సబ్యులు కొంకటి సోమలక్ష్మి, పొన్నం సతీష్, గుబ సంధ్యారాణి, మణెమ్మ, శ్రీలత, పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సేవ్ మణుగూరు ఏరియా

**-మణుగూరు ఏరియాను ప్రైవేట్‌కు అప్పగించే ప్రయత్నం దుర్మార్గం**

**-ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 19:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాను ప్రైవేట్ వారికి అప్పగించే ప్రయత్నం దుర్మార్గమని ఏఐటీయూసీ ఏరియా సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ కేఎల్ మహీంద్ర భవన్ నందు నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పీకేఓసీ-2లో ప్రవేశపెట్టనున్న సర్ఫేస్ మైనర్, డ్రిల్‌ను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం ఏరియాకు నిర్ధేశించి ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించడంతోపాటు అంకిత భావంతో పని చేస్తున్నామన్నారు. అలాంటి ఏరియాను ప్రైవేట్ వారికి అప్పగించేందుకు యాజమాన్యం ప్రయత్నం చేయడం దారుణమన్నారు. ఇప్పటికే ఏరియా జీఎంకు వినతి పత్రం అందజేశామని, అందుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలతో నిరసన ఆందోళనలు చేపట్టామన్నారు. సేవ్ మణుగూరు ఏరియా నినాదంతో ఈ నెల 21న ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. బి.వీరస్వామి, కందిమల్ల రామయ్య, గోపిశెట్టి శివయ్య, సుభానీ, ఆవుల నాగరాజు, సురేందర్, గంగాధర్, మల్లేష్, సుధాకర్, శ్రీనివాస్, పుల్లారావు, శంకర్‌రావు, శ్రీనివాసరావు, రవి, రాజేష్, ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# అధ్వాన్నపు రోడ్డులో అవస్థలు..

- జిల్లా సరిహద్దు వరకు అడుగడుగు గుంతలే- ఇల్లెందు - ఖమ్మం రహదారిలో పరిస్థితి





ఇల్లెందు, ప్రభాతవార్త : ఒక్క కిలోమీటరు వెళితే జిల్లా సరిహద్దు.. ఆ సరిహద్దు వరకు అడుగడుగు గుంతలు..ద్విచక్ర వాహనం కాదు కదా, పెద్ద వాహనమైనా అక్కడి వరకు అవస్థ పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ మార్గంలో సింగరేణికి చెందిన బొగ్గు రవాణా నిత్యం జరుగుతుండటంతో అటు సింగరేణి పట్టదు.. ఆర్అండ్‌బికి గిట్టదు అన్న చందం అయింది. ఇది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు నుంచి మరో జిల్లా ఖమ్మంకు వెళ్లే మార్గం పరిస్థితి. ఇల్లెందు నుంచి పట్టుమని కిలోమీటరు నుంచి రెండు కిలోమీటర్ల వరకు వెళ్లగానే అంటే లలితాపురం గ్రామం దాటగానే ఖమ్మం జిల్లా సరిహద్దు ప్రారంభం అవుతుంది. అక్కడి వరకు డబుల్ రోడ్డే అయినా మోకాలి లోతులో అడుగడుగునా గుంతలు ఏర్పడి వాహనం కదలటం కష్టంగా మారింది. ఇల్లెందులోని కరెంట్ ఆఫీస్ నుంచి కొద్ది దూరం వెళ్లే వరకు వేగ నిరోధం కోసం చిన్నపాటి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయగా, గౌతమిబుద్ధ ఐటీఐ దాటిన దగ్గరి నుంచి ఇక నరకయాతన మొదలౌతుంది. రోడ్డు మొత్తం ఛిద్రమై మోకాలి లోతులో గుంతలు ఏర్పడి ద్విచక్ర వాహనం కూడా కదలని పరిస్థితి ఏర్పడింది. ఈ మార్గం గుండా సీహెచ్‌పికి కొత్తగూడెం నుంచి టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఉపరితలగని నుంచి బొగ్గు లారీల ద్వారా వెళ్తుంది. అధిక లోడుతో వెళ్తుండటంతో అక్కడి వరకే పెద్దపెద్ద గుంతలు ఏర్పడటం గమనార్హం. బొగ్గు లారీలే నిత్యం ఈ మార్గంలో తిరుగుతున్నాయని, సింగరేణికి పట్టింపు లేదు. ప్రయాణీకులు ఈ మార్గంలో వివిధ వాహనాలతో ప్రయాణిస్తున్నారని అటు ఆర్అండ్‌బి అధికారులకు పట్టింపు లేకుండా పోయింది. జిల్లా సరిహద్దు దాటాక ఏర్పడ్డ గుంతలను మాత్రం ఆ జిల్లా అధికారులు లలితాపురం నుంచి ఖమ్మం వరకు మరమ్మతులు చేశారు. కానీ.. ఈ కొద్ది దూరాన్ని మాత్రం పట్టించుకున్న పాపాన పోకపోవడం విచిత్రంగా మారింది. అధికారుల అలసత్వానికి ఈ కొద్ది దూరంలోని గుంతలే నిదర్శనం అనిపిస్తుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మరమ్మతులు చేపట్టక పోవడంతో తరచూ ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. రెండు చోట్ల ఏర్పడ్డ పెద్ద గుంతల్లో ఒక గుంత చెట్టు నీడలో ఉండటంతో కొత్తగా ఈ ప్రాంతంలో ప్రయాణించే వాహనదారులు దగ్గరకు వెళ్లే వరకు ఆ గుంత కనిపించక పోవడంతో అప్రమత్తంగా లేకుంటే ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఆర్అండ్‌బి అధికారులు కాస్త దృష్టి సారించి వెంటనే శాశ్వత మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. లేకుంటే సింగరేణి అధికారులైనా దృష్టి సారించాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.




## చికిత్స పొందుతున్న వ్యక్తికి ఎల్‌వోసీ చెక్కు పంపిణీ



ఇల్లెందు, ప్రభాతవార్త : టేకులపల్లి మండలం కోయగూడెం పంచాయతీలోని దంతెలతండా గ్రామానికి చెందిన భుక్యా పకీరా కూతురు హరిత అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స విషయమై ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు తెలపడంతో రూ.2.50 లక్షల ఎల్‌వోసీ చెక్కును మంజూరి చేయడంతో బీఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా బుధవారం హరిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్, ఉపాధ్యక్షుడు చీమల సత్యనారాయణ, ఇల్లెందు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బర్మావత్ లాల్‌సింగ్, పూనెం అనిల్‌కుమార్, బోడ లక్ష్మణ్, బోడ రవీందర్‌లు పాల్గొన్నారు.

## కొమరారం మండల ఏర్పాటు ఎప్పుడు..?

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : ఇల్లెందు నుంచి విభజించి కొమరారం మండలంగా ప్రకటిస్తామని ఎన్నికల హామీ ఇచ్చిన ఎమ్మెల్యే తర్వాత పట్టించుకోవడం లేదని కొమరారం మండల సాధన కమిటీ (జేఏసీ) కన్వీనర్ మోతీలాల్ ఆరోపించారు. అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో అనేక ఉద్యమాలు చేసినప్పటికీ ఎమ్మెల్యే మండల ఏర్పాటుపై పట్టించుకోక పోవడంతో మండల ఏర్పాటు ఇంకా కాలేదన్నారు. ఏజెన్సీ గిరిజన ప్రజల ఆకాంక్ష అయిన కొమరారం మండలం ప్రకటించకుంటే రాబోయే ఎన్నికల్లో కొమరారం పరిధిలోని గ్రామాలకు రానీయమన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం మరో రెండు మండలాలు ప్రకటించిందని, ఎర్రవల్లి, కామారెడ్డి జిల్లాలోని పాల్వంచ మండలాలను ప్రకటించిందని, అందులో కొమరారం మండలం ఎందుకు లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే చొరవ తీసుకోక పోవడం వల్లే కొత్త మండలం ఏర్పాటు కాలేదన్నారు. కొమరారం మండలంగా ప్రకటించే వరకు ఉద్యమం ఆగదని ఆయన తెలిపారు.

## ఉపాధి పనులను పరిశీలించిన సీఈవో విద్యాలత



ఇల్లెందు, ప్రభాతవార్త : టేకులపల్లి మండలంలోని గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్న నర్సరీలు, గ్రామీణ ఉపాధి హామీ పనులను జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి విద్యాలత బుధవారం తనిఖీ చేశారు. మండలంలోని బేతంపూడి పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు, నర్సరీలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో మాట్లాడారు. కూలీల వేతనం ఎక్కువ వచ్చే విధంగా ఎక్కువ సేపు పని చేయాలని, వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బేతంపూడి పంచాయతీ సర్పంచి ఎదల్లపల్లి బాబు, ఈజీఎస్ ఏపీవో కాలంగి శ్రీనివాస్, కార్యదర్శి మీనాకుమారి, టీఏ చాంద్మల్, ఎఫ్ఏ భద్రం పాల్గొన్నారు.

## సేఫ్టీ మేనేజ్మెంట్‌పై అవగాహన సదస్సు నిర్వహణ



ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు ఏరియాలో సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అమలుపై బుధవారం స్థానిక వైసీవోఏ క్లబ్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. డీజీఎం ఎ.గోపాలరాజు ఆస్ట్రేలియాలో సేఫ్టీ మేనేజ్మెంట్‌పై శిక్షణ తీసుకొని అక్కడ ఉన్న పద్ధతులను అనుసరిస్తూ సింగరేణిలో వాటిని అవలంబించి కార్మికుల భద్రతను పెంచేందుకు సాధ్యాసాధ్యాలపై ఏరియాలోని గనులు, విభాగాల అధికారులకు, సూపర్‌వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ అధికారి, ఇన్‌చార్జి జీఎం పంజాల శ్రీనివాసు, శేఖర్‌బాబు, శివప్రసాద్, సుమన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫొన్ రికవరీ

మహబూబాబాద్, ఏప్రిల్19, ప్రభాతవార్త : సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను రికవరి చేసి బుధవారం ఎస్పి శరత్‌చంద్రపవార్ తెలిపారు. కొత్తగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వేణు సెలఫోన్ పోగా అతను వెంటనే సిఈఐఆర్ పోర్టల్‌లో వివరాలను నమోదు చేయగా అట్టి ఫొన్‌ను రికవరి చేసి బాధితునికి అందజేశారు. ప్రజలు ఎవరైనా తమ ఫోన్ పోయినట్లైతే ఈ పోర్టల్ ద్వారా వివరాలు నమోదు చేస్తే త్వరితంగా వారి ఫొన్‌ను పట్టుకోవడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

## ఐకెపి విఓఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

గుండాల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : ఐకెపిలో పనిచేస్తున్న వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఎంపిపి ముక్తి సత్యం అన్నారు. గత మూడు రోజులుగా తమ డిమాండ్లు పరిష్కరించాలని ఐకెపి కార్యాలయం వద్ద సమ్మెచేస్తున్న వారికి బుధవారం ఆయన మద్దతుపలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి విఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించి 10 లక్షల సాధారణ భీమా, ఆరోగ్యభీమా కల్పించాలన్నారు. అర్హులైన విఓఏలను సిసిలుగా ప్రమోషన్ కల్పించాలన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించాలని లేని యెడల అన్ని రాజకీయ పార్టీలతో కలిసి విఓఏలకు అండగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డి నాయకులు పర్షక రవి, ఈసం కృష్ణ, కల్తి మల్లయ్య, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## 23న కామేపల్లిలో గురుస్వాముల ఆత్మీయ సమ్మేళనం

కామేపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : అయ్యప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కామేపల్లిలో ఈ నెల 23న సాయంత్రం 6గంటలకు సాయిబాబా మందిరంలో గురుస్వాముల ఆత్మీయ సమ్మేళనంను నిర్వహిస్తున్నట్లు మొండ్రు పుల్లయ్య గురుస్వామి, తాళ్ళూరి జనార్ధన్ గురుస్వామి బుధవారం తెలిపారు. అయ్యప్ప స్వామి మాలతోనే తమ ప్రయాణం అని అన్నారు.అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గురుస్వాములు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమ్మేళనంను విజయవంతం చేయాలని కోరారు.ఈ మేరకు ప్రచారం కూడా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



మహబూబాబాద్, ఏప్రిల్19, ప్రభాతవార్త : పేద ప్రజల కోసం సిఎం రిలీఫ్ ఫండ్ ఏర్పాటు చేసి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో 24మంది లబ్ధిదారులకు రూ.6.6లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధులకు చికిత్స చేయించుకుంటే వారికి వైద్య ఖర్చులకు సిఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా సహాయం చేయడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ పేదల ప్రభుత్వం అన్నారు. సిఎం కేసీఆర్ నిత్యం పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని పేద ప్రజల కోసం అనేక సంక్షేమపథకాలు ప్రవేశపెట్టాడన్నారు. రాబోయే ఎన్నికల్లో సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

## మోకాళ్లపై నిల్చొని వీవోఏల నిరసన





ఇల్లెందు, ప్రభాతవార్త : ఐకేపీ వివోఏలను సర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని తెలంగాణ ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం సీఐటీయూ ఇల్లెందు మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఇల్లెందులో మోకాళ్లపై నిల్చొని నిరసన దీక్ష చేశారు. వీవోఏల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం నిరసన దీక్ష చేస్తుండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య తహసీల్దార్ కార్యాలయం వద్దకు వచ్చి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఐకేపీ వీవోఏలు వెట్టిచాకిరి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వీవోఏల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో ఐక్యంగా సమ్మె చేస్తున్నారని విజయం తథ్యమన్నారు. కార్యక్రమంలో నవ్య, మోతీలాల్, ప్రమీల, వసంతరావు, లత, సుల్తానా, వీరాబాయి, సునీత, సురేష్, నాగమణి, నరేష్, తాళ్లూరి కృష్ణ, రామ, భూలక్ష్మి పాల్గొన్నారు.

## 21న ఇల్లెందులో ఆయుర్వేద వైద్యశిబిరం

ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు ఏరియాలోని సింగరేణి కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు, ఇల్లెందు పరిసర గ్రామ ప్రజల కోసం ఈనెల 21న సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జీఎం ఎం.షాలేమురాజు తెలిపారు. డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆయుర్వేద ప్రత్యేక నిపుణులు ఆధ్వర్యంలో సింగరేణి సేవా సమితి ద్వారా 21న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జేకే కాలనీలోని సీఈఆర్ క్లబ్‌లో నిర్వహిస్తారని తెలిపారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర గ్రామ, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. షుగర్, పక్షవాతం, చర్మ, ఎయిడ్స్, సంతానం, క్యాన్సర్, దీర్ఘకాలిక వ్యాధులను పరీక్షిస్తారని జీఎం తెలిపారు.

## అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ఉపయోగాలపై రైతులు అవగాహన అలవర్చుకోవాలి

### చట్టాలు, లోక్ అదాలత్ వినియోగంతో ఉపయోగాలు

*జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జీ మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషా*

కామేపల్లి, ఏప్రిల్ 19 (ప్రభాతవార్త): రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయనున్న అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను కామేపల్లి మండలం ముచ్చర్లలో ఏర్పాటు చేయటానికి గల అవకాశాలను ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జీ మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషా బుధవారం పరిశీలించారు. అందులో భాగంగా న్యాయమూర్తి ముచ్చర్లలోని రైతు వేదికను మధ్యాహ్నం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మండల స్థాయి అధికారులు, రైతులకు అగ్రి లీగల్ క్లినిక్ ఉపయోగాలను వివరించారు. లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను ముచ్చర్లలో ఏర్పాటు చేస్తే రైతులు సద్వినియోగం చేసుకోగలరా అని ఆరా కూడా తీశారు. రైతు వేదికలో ఉన్న సదుపాయాలను పరిశీలించిన అంశాలను జిల్లా న్యాయమూర్తికి వివరించి తదుపరి ఆదేశాలతో ఇక్కడ క్లినిక్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. న్యాయమూర్తి రైతులకు న్యాయ సేవాధికార సంస్థ చట్టాన్ని లోక్ అదాలత్ ఉపయోగాలను వివరించారు. అందరూ తమకున్న వివాదాలను సుహృద్భావ వాతావరణంలో సామరస్యంగా పరిష్కరించుకున్నట్లయితే లోక్ అదాలత్ ద్వారా అంతిమ తీర్పు పొందవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కోట రవికుమార్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ. శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి బి. తారాదేవి, వ్యవసాయ విస్తరణ అధికారి ఉప తదితరులు పాల్గొన్నారు.





## మండలానికి చేరిన ప్రజాపోరుయాత్ర

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త): సిపిఐ జాతీయ సమితి, తెలంగాణా స్టేట్ కౌన్సిల్ పిలుపులో భాగంగా జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యంగాఏప్రిల్ 14 న చర్లలో మొదలైన ప్రజాపోరు యాత్ర బుధవారం మండల కేంద్రానికి చేరింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్ ప్రధాన సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ రూపశిల్పి డా॥ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున బిజెపి కో హటావో - దేశ్ కో బచావో పేరుతో దేశవ్యాప్తంగా నరేంద్రమోడి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వప్రజా వ్యతిరేక పాలనపై సిపిఐ ఆధ్వర్యంలో ప్రజాపోరు యాత్ర ప్రారంభించామని, దేశ సమైఖ్యతకు, సమగ్రతకుభంగం కలిగిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్లకు కట్టబెడుతూ దేశాన్ని దివాళా తీయిస్తున్న నరేంద్రమోడీప్రభుత్వాన్ని రానున్న ఎన్నికలలో ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపైఎలుగెత్తి పోరాడే విధంగా ఇంటింటికీ సిపిఐ పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలనే నినాదంతోప్రజాపోరుయాత్ర కొనసాగుతుందన్నారు. మండలంలో ప్రధాన సమస్యగా ఉన్న పోడుభూముల సమస్యను పరిష్కరించిఅర్హులైన అందరికీ పోడు పట్టాలు ఇవ్వాలని, మండల కేంద్రాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసి యర్రగుంట వరకుడబుల్ రోడ్డు నిర్మించాలని, ధరణి పోర్టల్ లోపాలు సరిచేసి రైతులందరికీ పట్టాదారు పాసు పుస్తకాలు అందించాలనిడిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు యార్లగడ్డ భాస్కరరావు, మున్నా లక్ష్మీ కుమారి, జిల్లా సమితి సభ్యులు రామనాధం, శ్రీను, మండల కార్యదర్శి ఊకే నారాయణ, ములకలపల్లి మండల కార్యదర్శి యూసఫ్, చండ్రుగొండ మండల కార్యదర్శి కేశవులు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించండి



అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త): వేసవిలో మండుతున్న ఎండల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండి వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని మండల వైద్యాధికారిణి ప్రియాంక సూచించారు. బుధవారం మండలంలో పలుప్రాంతాలను పర్యటించిన ఆమె ప్రజలకు పలు సూచనలు చేశారు. ఉపాధిహామీ కూలీలు, ఎండలో వెళ్ళేవారుఎండనుండి రక్షించుకునేందుకు తలపాగా కాని, గొడుగును గాని ఉపయోగించాలని, తరచూ మంచినీరు త్రాగాలని, డీ హైడ్రేషన్‌కు గురైన వారు పండ్ల రసాలు, ఓ.ఆర్.యస్ ద్రవాలను తీసుకోవాలని, స్థానిక ప్రాథమిక ఉప కేంద్రాలలోఓఆర్‌యస్ పాకెట్లు అందుబాటులో ఉన్నాయని, వడదెబ్బ లక్షణాలు ఎక్కువగా ఉంటే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికిరావాలని కోరారు. అనంతరం పెంట్లం గ్రామంలో నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని సందర్శించి పరిశీలించారు. ఈమె వెంట కంటివెలుగు మెడికల్ అధికారి తన్మయి, సిబ్బంది పోలమ్మ, కృష్ణయ్య, నాగేశ్వరరావు ఉన్నారు.

### లింగగిరి గ్రామంలో రంజాన్ తోఫా పంపిణీ

హుజూర్‌నగర్‌రూరల్ ఏప్రిల్ 18 (ప్రభాతవార్త): మండలంలోని లింగగిరి గ్రామంలో రంజాన్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న తోఫాలను బిఆర్ఎస్‌మండలపార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ మునీర్, సర్పంచ్ కర్నాటి అంజిరెడ్డి, ఎంపిటిసి విజయలక్ష్మి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఇస్మాయిల్, కమిటిసభ్యులు అబ్దుల్ నబీగఫార్, ముస్లిం సోదరులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఓపెన్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తాం



మహబూబాబాద్, ఏప్రిల్19, (ప్రభాతవార్త): మహబూబాబాద్‌లో ఈ నెల 25 నుండి మే 4వ తేదీ వరకు జరిగే ఓపెన్ ఇంటర్, పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌లో డిపార్ట్‌మెంట్ కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. మహబూబాబాద్, తొర్రూరు పట్టణంలో రెండుసెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంటర్మీడియేట్‌కు నాలుగు సెంటర్లు, పదవ తరగతికి మూడు సెంటర్లు ఏర్పాటు చేయడమైందని, ఇంటర్మీడియేట్‌కు 851మంది విద్యార్థులు, పదవ తరగతికి 653మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రం చుట్టుప్రక్కల 144సెక్షన్ అమల్లో ఉంటుందని, విద్యార్థులు గంట ముందే పరీక్ష హాలుకు చేరుకోవాలని, మాస్కులు తప్పనిసరిగా ధరించాల న్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారి పి. రామారావు, ఏసిజి మందుల శ్రీరాములు, రోడ్డు ట్రాన్స్‌పోర్టు అధికారి రమేష్, సుధాకర్, ప్రధానోపాధ్యాయులు తాళ్ల తెజోన్నతరెడ్డి, లైన్‌డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

### కుట్టు శిక్షణకేంద్రం ప్రారంభం

నేరేడుచర్లరూరల్ ఏప్రిల్ 19 (ప్రభాతవార్త): పెంచికల్‌దిన్నె గ్రామంలో లయన్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఉచిత కుట్టుశిక్షణకేంద్రాన్ని బిక్కసాని కృష్ణకుమారి ట్రస్ట్ బిల్డింగ్‌నందు గ్రామంలోని మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభించినట్లు లయన్ క్లబ్ అధ్యక్షుడు ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈ శిక్షణకేంద్రాన్ని మహిళలు ఉపయోగించుకొని స్వావలంబన దిశగా అడుగులు వేయాలని కోరారు.




### నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

దమ్మపేట రూరల్ ,ఏప్రియల్ 19 (ప్రభాతవార్త): స్థానిక పట్టణ కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు జిసిసి మేనేజర్ సుగ్గల నర్సింహారావు బుదవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు ముఖ్యఅతిధులుగా హాజరై ప్రారంభిస్తారని అన్నారు. మండలంలో ఉన్న రైతులు అదికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

### అమ్మసేవా సదనంలో అన్నదానం



అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 19 (ప్రభాతవార్త): రాష్ట్ర రవాణా శాఖమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ జన్మదినం పురస్కరించుకొని పట్టణంలోని అమ్మసేవా సదనం వృద్ధాశ్రమంలో బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల జరిగిన చీమలపాడు దుర్ఘటన నేపథ్యంలో వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయించిన నేపథ్యంలో పువ్వాడ అభిమానులు కాసాని చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఆశ్రమంలో అనాధలకు ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, బిర్రం వెంకటేశ్వరావు, ఆవుల చిన్ని, సత్యవరపు సంపూర్ణ, రాజశేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### మృతుని కటుంబానికి రూ. 50 వేలు చేయూత



సత్తుపల్లి, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త): మండల పరిధిలోని మర్లపాడు గ్రామానికి చెందిన పంతంగి సత్యవతి లచ్చన్నగూడెం సొసైటీలో మెంబర్ ఉన్నందున ఆమె ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె భర్త అప్పారావుకు సొసైటీ ప్రెసిడెంట్ సోమిరెడ్డి బుధవారం రూ. 50 వేలు చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పర్స రాంబాబు, మర్లపాడు సర్పంచ్ మందపాటి వేణుగోపాల్‌రెడ్డి, గ్రామ ప్రముఖులు భీమిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, భీమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గ్రామస్థులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

### వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం

మేళ్ళచెరువు ఏప్రిల్ 19 (ప్రభాతవార్త): మండలకేంద్రమైన మేళ్ళచెరువులో బుధవారం కుల వివక్ష వ్యతిరేక పోరాటసంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో భాగంగా దళితవాడలో జరిగిన సభలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోటా గోపి, వట్టెపు సైదులు మాట్లా డుతూ కేం ద్ర ప్రభుత ్వం దళితులపట్ల, బడుగు, బలహీనవర్గాల పట్ల వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ బడుగు, బలహీన వర్గాలకు అనేక విధాలుగా నష్టం చేస్తున్నా న్నరని ఆరోపించారు. భారత రాజ్యాంగం ప్రకారం బడుగు, బల హీనవర్గాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పలు సమస్యలపట్ల సుదీర్ఘంగా చర్చించారు. ఈ సభలో స ంఘ ముఖ్య నాయకులు శంభయ ్య, నాగరాజు, మరియమ్మతోపాటు పెద్ద సంఖ్యలో బడుగు, బలహీనవర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# చీమలపాడు బాధితులకు ఎంపి ఆర్థిక సహాయం అందజేత

## -బాధితులకు అండగా ప్రభుత్వం

*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 19*

సింగరేణి మండలం చీమలపాడులో సిలిండర్ పేలిన ఘటనలో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని వైరా శాసనసభ్యులు







లావుడ్యా రాములునాయక్, ఎంపి నామా నాగేశ్వరరావు కా ర్యాంపు కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని చీమలపాడు, గేటు రేలకాయలపల్లి, స్టేషన్ చీమలపాడు గ్రామాలలో ఇటీవల జరిగిన సిలిండర్ పేలిన ఘటనలో మృతి చెందిన ఘటనలో బుధవారం ఎంపి నామా బాధితులకు ప్రకటించిన ఒక్కోక్క కుటుంబానికి రూ. 2లక్షల చొప్పున రూ. 8లక్షలను వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్, రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, ఖమ్మం ఎంపి కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేసారు. ఈ సందర్భంగా ఎంపి నామా పంపిన సందేశంలో బాధిత కుటుంబాలను ఆదుకుంటామని ధైర్యంగా ఉండాలని అన్నారు చీమలపాడు ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విదాల అండగా ఉండి ఆదుకుంటుందని అన్నారు అదేవిధంగా వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ బాధిత కుటుంబాలకు సొంతంగా ప్రకటించిన ఒక్కోక్క కుటుంబానికి రూ. 2లక్షల వంతున ఆర్థిక సహాయాన్ని అందజేసారు. ఈ సందర్బంగా ఎంఎల ఏ మాట్లాడుతూ బాధిత కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదని వారికి ప్రభుత్వం తరపున రావాల్సిన ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు వారి కుటుంబాల సంరక్షణ బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. జరిగిన సంఘటన దురదృష్టకరమని బాదితులు మనో ధైర్యంతో ఉండాలని కోరారు. రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చీమలపాడు ఘటనను కళ్లెదుటే చూసిన ఎంపి నామా నాగేశ్వరరావు ఎంతో చలించిపోయారని ఆ కుటుంబాలలో ఒక్కో కుటుంబానికి రూ. 2లక్షలు, గాయపడిన వారికి రూ. 50వేల చొప్పున స్వంతంగా ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా క్షతగాత్రులు హైదరాబాద నిమ్స్ ఆసుపత్రుల్లో వైద్య చికిత్స పొందుతుండగా ఎంపి వారికి దగ్గరుండి మెరుగైన వైద్యసేవలు అందేలా కృషి చేసారన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ ఎంపిపి మాలోతు శకుంతల, మాజీ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు వైరా ఆత్మ కమిటి మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సంత చైర్మన్ అడ్డగోడ అయిలయ్య, ఎంపిటిసి ధర్మసోతు శంకర్, సర్పంచ్‌లు, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు బూక్యా రంగారావు, మాలోతు కిషోర్, బానోతు కుమార్, కురసం సత్యనారాయణ, బానోతు సక్రాం, నాయకులు బత్తుల శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, ఈదర కోటేశ్వరరావు, డేగల ఉపేందర్, మర్సకట్ల రోశయ్య, మండల బిసి సంఘ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షులు యర్రబెల్లి రఘు, కల్తీ అరుణ్‌కుమార , బానోతు ప్రసాద్‌నాయక్, తోటకూరి రాంబాబు, రాంకిషోర్‌నాయక, నామా సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, కిష్టప్రసాద్, బార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి రహదారి పనులను మంజూరికి సహకరించిన ఎమ్మెల్యేకు సన్మానం

*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 19*

సింగరేణి మండలం చీమలవారి గూడెం, వయా పేరుపల్లి మీదుగా ఇల్లందు వెళ్లే రహదారిమార్గపు పనులకు నిధుల మంజూరిలో సహకరించిన వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్‌ను బుధవారం ఎంఎల్ఏ క్యాంపు కారా ్యలయంలో సర్పంచ్, పాలకవర్గం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. చీమలవారిగూడెం పరిసర ప్రాంతాల జనం బుగ్గవాగు దాటి పొలాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు, దీనికి సంబందించి ఇటీవల వైరా శాసనభ్యులు రాములునాయక్‌కు గ్రామస్తులు పరిసరాలను చూపి రహదారి మంజూరికి సహకరించాలని కోరారు. ఈ క్రమంలో అసెంబ్లీక వైరా శాసనసభ్యులు ఆదివాసీలు పడుతున్న ఇబ్బందులను



ప్రస్తావించటంతోపాటు ఎన్నో సంవత్సరాలుగా రైతుల ప్రజల కడగండ్లను తీర్చాలని కోరగా స్పందించిన ప్రభుత్వం రూ. 5కోట్ల 24 లక్షలతో బ్రిడ్జిరహదారి మార్గం ఏర్పాటుకు నిదులు మంజూరి చేసారు. ఇటీవల ఈ రహదారి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ ఈసం అరుణ, గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఎంఎల్ఏ చేసిన కృషి మరువలేనిదన్నారు ఒక ప్రాంతంలో రైతులు గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించి సమస్య పరిషా ్కరం కోసం ఎంఎల్ఏ అసెంబ్లీలో ప్రస్తావించటం దానికి తగిన విధంగా ప్రభుత్వం నిధులు మంజూరి చేయడం హర్షణీయమన్నారు. ఎంఎల్ఏను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కారేపల్లి సంత చైర్మన్ అడ్డగోడ అయిలయ్య, సర్పంచ్ ఈసం అరుణ,ఉపసర్పంచ్ గడ్డం పద్మా వెంకటేశ్వర్లు, రైతులు మద్దెబోయిన కోటయ్య, మేకల భద్రయ్య, గడ్డం రామకిష్ట, చెవుల భద్రయ్య, పల్లె వీరన్న, చీమల రాములు, బర్మావత్ కృష్ణ, గుగులోతు రాందాస్, బాదావత్ భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గుట్టబడి పాఠశాల జిల్లాకే ఆదర్శం: డిఈవో

*వైరా, ,ప్రభాతవార్త:*

వైరా గుట్టబడిలో గురుకుల నవోదయ పరీక్షలకు ప్రిపేర్ అయి త్వరలో పరీక్షలు వ్రాయ బోతున్న విద్యార్థిని, విద్యార్థులకు హాల్‌టిక్కెట్స్, ధాత రేచర్ల వెంకటేష్ సౌజన్యంతో అందజేసిన ప్యాడ్, పెన్నులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ మాట్లాడుతూ ఈ పాఠశాల విద్యార్థుల చదువులో చాలా మరుకుగా ఉన్నారని, నాతో ఇంగ్లీస్ మాట్లాడగలిగారని సంతృప్తి వ్యక్తం చేశారు. నా చిన్నప్పుడు పాఠశాలలో పలానా టీచర్ బడి ఉండేదని, అది మరలా ఇన్నిరోజుల తర్వాత ఈ గుట్టబడిని భాస్కర్ బడి అని పిలుస్తున్నారని, ఇది ఉపాధ్యా యులందరికీ గర్వకారణం అని తెలిపారు. మున్సిపాల్ చైర్మన్ జైపాల్ మాట్లాడు తూ మండలంలోనే ఈ పాఠశాల చాలా అత్యు న్నత స్థాయిలో ఉందని, అందుకు ప్రధానో పాధ్యా యులు భాస్కర్ కృషి అభినందనీయం అని కొనియాడారు. వైస్ చైర్మన్ ముళ్ళపాటి



సీతారాములు మాట్లాడుతూ ఈ పాఠశాలను ఇంకా అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుం టానని, ఈ పాఠశాల విద్యార్థులు ప్రతి పరీక్షల్లో ప్రథమస్థానంలో నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగబత్తిని భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## చలివేంద్రం ప్రారంభించిన వైస్ ఎంపిపి, సర్పంచ్



*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 19*

సింగరేణి మండలం పేరుపల్లి బస్టాండ్ సెంటర్‌లో బుధవారం కాంపాటి సర్వయ్య సుగుణమ్మ దంపతుల జ్ఞాపకార్థం కుమారుడు కాంపాటి చంద్రయ్య ఏర్పాటుచేసిన చలివేం ద్రాన్ని వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, పేరుపల్లి సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు ప్రారంభించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో బస్టాండ్ ఇతర కూడలి వద్ద సేవా సంస్థ చలి వేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రదానంగా బస్టాండ్ సెంటర్ వద్ద చలివేంద్రాలను కొనసాగిస్తే వందలాది మంది ప్రయాణీకులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ఉపేంద్ర మెడికల్ షాపు యజమాని బుడిగె శ్రీను, అజ్మీర రాందాస్, రాయల శ్రీను, ఎడ్లవీరన్న, నూకల రంగారెడ్డి, దామెళ్ల రామయ్య, భద్రం, మల్లెల వెంకటేశ్వర్లు, మల్లెంపాటి బాలాజీ తదితరులు పాల్గొన్నారు,

## తిరుపతమ్మకు నాయకుల నివాళులు

*వైరా, ఏప్రిల్19,ప్రభాతవార్త:*



వైరా బిసి సంఘం సీనియర్ నాయకులు ఒర్సు శ్రీనివాసరావు తల్లి తిరువతమ్మ పరమప దించారు. వారి పార్థివదేహానికి జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు పిండిప్రోలు రామ్మూర్తి, ఖమ్మం ఉమ్మడి జిల్లా, జిల్లా కార్యదర్శి సంపసాల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల వెంకటాచారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో పిఎస్ఆర్ యూత్ నాయకులు దారనన రాజశేఖర్, కమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకట్రామయ్య, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు లగిశెట్టి మహేష్, బిసి నాయకులు తదితులు పాల్గొన్నారు.

## కుట్టుమిషన్ వితరణ



*వైరా, ఏప్రిల్19,ప్రభాతవార్త:*

వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో మండలం గొల్లపూడి గ్రామానికి చెందిన కుట్టుమిషన్ చింతల కృష్ణకుమారికి అందించారు. ఈ సందర్భంగా పిడిజి డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ కుట్టుమిషన్ అందించడం ద్వారా మహిళలకు ఎంతో ఆర్థిక చేయూత అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జెడ్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, క్లబ్ సెక్రటరీ తోటకూర శ్రీకాంత్, క్లబ్ ట్రెజరర్ గంగవరపు కిషన్, వుయ్యూరి రామకృష్ణ, కె.గోపి పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల 2022 వేతన సవరణ బిల్లుకు ఆమోదం

*కామేపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:*

విద్యుత్ ఉద్యోగుల 2022 వేతన సవరణ బిల్లుకు ఆమోదం తెలిపిన ట్రాన్స్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావుకి టీఎస్‌పీయుఇ 1535 యూనియన్ కలిసి పుష్ప గుచ్చం అందించి కృతజ్ఞతలు తెలిపారు.ఆర్టిజన్ కార్మికులకు గత వేతన సవరణలో అన్యాయం జరిగిందని తప్పకుండ రెండు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరి ఇప్పించినందుకు ఎం.ఎ వజీర్‌కి ఆర్టిజన్స్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ అధ్యక్షులు ఎం.ఎ వజీర్,కార్యదర్శి బి.రాధా కృష్ణ, ఎపిపిడీసీఎల్ అధ్యక్షులు ముడిక శ్రీనివాస్, బివిఎస్‌మూర్తి,కుమారస్వామి, ధనయ్యా,తకియోఉద్దీన్, కొసర్‌పాషాలు పాల్గొన్నారు.



# ప్రజల్లో ఉండే ప్రజాప్రతినిధులు కావాలా..?-లూటీ చేసే నాయకులు కావాలా..?

## కల్లూరు మండల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే సండ్ర, ఎమ్మెల్సీలు పల్లా, తాతా మధు, ఎంపి వద్దిరాజు





*కల్లూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త*

ప్రజల్లో ఉండే ప్రజాప్రతినిధులు కావాలా..? లేక లూటీ చేసే నాయకులు కావాలా..? అని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రశ్నించారు. బుధవారం కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు - పెద్దకోరుకొండి గ్రామాల మధ్య ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వరరెడ్డి, తాతా మధు, ఎంపి వద్దిరాజు రవిచంద్రలు పాల్గొ న్నారు. ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ కేసీఆర్‌ను, ప్రభుత్వాన్ని విమర్శించే రాజకీయ నాయకులకు సవాల్ విసురుతు న్నారన్నారు. అభివృద్ధి ఫలాలు పొందిన ప్రతి ఒక్కరు గొంతు విప్పాలని, ఏం తప్పు చేశామని అసెంబ్లి గేట్లు ఎక్కనివ్వరని, తాను శాసనసభ్యునిగా అయినప్పుడు నీ పరిస్థితి ఏంటి అంటూ ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటిని ప్రశ్నించారు. గతంలో జలగం వెంగళరావు, తుమ్మల నాగేశ్వరరావు చేసిన అభివృద్ధిని కొనసాగిస్తున్నానని, మన ఓట్లతో ఎంపిగా గెలిచి ఈ ప్రాంతానికి ఏం చేశాడని అన్నారు. కాంట్రాక్టర్లను బెదిరించలేదు.. కడుతున్న ప్రాజెక్టులను కూల్చలేదు.. మా రెక్కల కష్టంతో, నియోజకవర్గ ప్రజల దీవెనలతో శాసనసభ్యులము అయ్యాం తప్పా నీ మోచేతి నీళ్ళు తాగి మేము అభివృద్ధి కాలేదని అన్నారు. అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత మీదేనని సొంత స్థలాలలో ఇళ్ళు కట్టకుండా కేసీఆర్ మిమ్మల్ని ఓట్లు అడగరని, రాజీయ కోణంలో చూడకుండా పేదరికమే గీటురాయిగా సీఎం కేసీఆర్ పరిపాలన కొనసాగుతుందన్నారు. 2014 కంటే ముందు వ్యవసాయ పరిస్థితి ఎలా ఉందో గమనించాలని, 55 లక్షల రేషన్ కార్డు దారులకు కేంద్ర ప్రభు త్వం బియ్యం ఇస్తుంటే అదనంగా కేసీఆర్ 35 లక్షల రేషన్ కార్డుదారులకు బియ్యం ఇస్తున్నారని అన్నారు.

**ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ...**

ఆనాడు ఆరోగ్యశ్రీ పథకంను తీసుకువచ్చి రాజశేఖర్‌రెడ్డి మంచి పనిచేశారని, 30 లక్షల పంపు సెట్లకు ఉచిత కరెంట్‌ను కేసీఆర్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఈ ప్రాంత నాయకుడు ఈ మధ్య కాలంలో ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నాడని, బీఆర్ఎస్ పార్టీ, వెంకట వీరయ్య చేసిన నేరం ఏంటి, ఎందుకని అసెంబ్లి గేటు దాటనీయరని అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజలకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన అభివృద్ధి ఏంటో తెలపాలని అన్నారు. డబ్బు, అహంకారంతో మదంతో పొం గులేటి మాట్లాడుతున్నారని విమర్శించారు.

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ ఎంపి పొంగులేటిపై తీవ్ర విమర్శలు చేశారు. జిల్లాలో 10కి 10 సీట్లు గెలిచి బరాబర్ గేటు దాటుతాం.. అక్కడ ఎవరున్నా, పడుకున్నా దాటుకుంటూ వెళ్తాం అని అన్నారు. ఒక పెద్ద మనిషి 10 సీట్లను ఓడకొడతామని శపథం చేస్తున్నాడని 5 ఏళ్ళు ఎంపిగా ఉన్న పొంగులేటి ప్రజలకు ఏం పనులు చేశారంటూ ఆయన ప్రశ్నించారు. ఎం సాధిద్దామని గ్రూప్‌లు పెడుతున్నారని అడిగారు. జిల్లాను ముక్కలు చేయాలని పొంగులేటి ప్లాన్ చేస్తున్నారని, అట్టి కుయుక్తులు జిల్లాలో నడవవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు పసుమర్తి చందర్‌రావు, రైతు సమన్వయసమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్, కల్లూరు సొసైటి అధ్యక్షులు బోబోలు లక్ష్మణరావు, పోచవరం సొసైటి అధ్యక్షులు నర్వనేని పెద్ద అంజయ్య, చావా వెంకటేశ్వరరావు, పోట్రు కిరణ్, చెన్నూరు గ్రామ సర్పంచ్ పాలెపు లక్ష్మీకాంతమ్మ, ముచ్చవరం సర్పంచ్ గంగవరపు వెంకటేశ్వ రరావు, మోదుగు సుబ్బారావు, నండ్రు అన్నపూర్ణ, సింగిశాల పద్మ, యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, జట్పి కోఆప్షన్ ఎండి. ఇస్మాయిల్, మండల కోఆప్షన్ షేక్ కమ్లి, జాలా అప్పారావు, వెంకట కృష్ణ, మాదల వెంకటేశ్వరరావు, చింతలపాటి చెన్నారావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, సరాబు వెంకటేశ్వరరావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కేసీఆర్, సండ్ర చిత్రపటాలకు పాలాభిషేకం

*తల్లాడ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త*

తల్లాడ కేతినేని ధియేటర్ నుంచి అన్నారుగూడెం వెళ్ళే రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య రూ. 6.5 కోట్లు మంజూరు చేయించగా రైతులు బుధవారం ఉదయం కేసీఆర్, సండ్ర చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. నిత్యం రద్దీగా ఉండటంతో పాటు, రెండు గ్రామాల రైతులకు ఉపయోగపడే రోడ్డుకు నిధులు మంజూరు చేయించడంతో స్థానిక టీఆర్ఎస్ జోన్ కమిటి అధ్యక్షుడు దగ్గుల శ్రీనివాసరెడ్డి రైతులను సమీకరించి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా పాలాభిషేకం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎన్నికల ముందు హామి ఇవ్వకుండా రైతులకు ఉపయోగపడే రోడ్డుకు నిధులు మంజూరు చేయించారని, ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలకు తెలపటం కోసమే కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దగ్గుల భద్రారెడ్డి, చల్లా నాగులు, గుంటుపల్లి నరసింహారావు, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, దగ్గుల అప్పిరెడ్డి, కందికొండ నర్సి రెడ్డి, గుండ్ల నాగయ్య, చల్లా కృష్ణయ్య, నరాల వెంకటేశ్వరరెడ్డి, గరిడేపల్లి బుచ్చాలు తదితరులు పాల్గొన్నారు.



# గాడి తప్పిన ప్రభుత్వాలను గద్దె దింపుతాం

*తల్లాడ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త*

గాడి తప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను త్వరలోనే గద్దె దింపుతామని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి సంభాని పేర్కొన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా బుధవారం మండల పరిధిలోని రామానుజవరం, లక్ష్మీపురం, అంజనాపురం, తెలగారం గ్రామాల్లో సంభాని పర్యటించి, కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆవిష్కరించి, ఇంటి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని రాహుల్‌గాంధి సందేశాన్ని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, కొండూరు కిరణ్, దగ్గుల రఘుపతిరెడ్డి, కాపా సుధాకర్, దగ్గుల నాగిరెడ్డి, కటికి కిరణ్, అయిలూరి చలపతిరెడ్డి, కృష్ణారావు, వెంకటేశ్వర్లు, రాఘవులు, మువ్వా రోశయ్య, చిత్తలూరి రమేష్, శీలం రామకృష్ణారెడ్డి, వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, కొల్లిపాక వెంకట రామయ్య, జమాల్, భూతం కృష్ణార్జునరావు తదితరులు పాల్గొన్నారు.



# అభిమాని జన్మదినాన్ని ఘనంగా జరిపిన పొంగులేటి

*సత్తుపల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండల పరిధిలోని బేతుపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమాని దొడ్డా రాజేంద్రప్రసాద్ (అమ్ములు) బుధవారం ఖమ్మంలోగల ఆయన క్యాంపు కార్యాలయంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలంయలోని ముఖ్య నాయకుల సమావేశంలో రాజేంద్రప్రసాద్ జన్మదిన విషయాన్ని తెలుసుకున్న పొంగులేటి స్వయంగా కేక్ తెప్పించి అభిమానితో కట్ చేయించారు. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. రాబోయే రోజులలో అందరికీ మంచి రోజులు వస్తాయని, అందరూ ధైర్యంగా కలిసి కట్టుగా ఉండాలని ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు నారపోగు వెంకటేశ్వరరావు, రాయల శ్రీనివాస్, రామకృష్ణ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.






# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



*పెనుబల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త*

రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ఎంపిపి లక్కినేని అలేఖ్య కోరారు. బుధవారం మండల పరిధిలోని యడ్ల బంజర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం తీసుకువచ్చి మద్ధతు ధర పొందాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సోమరాజు రమాదేవి, సర్పంచ్ రాజిని సునీత, బీఆర్ఎస్ నాయకులు యడ్ల సుబ్బారావు, జంపా వీయన్నబాబు, లక్కినేని వినీల్‌బాబు, ఏపిఎం పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ దిమ్మె నిర్మాణ పనుల పరిశీలన



*పెనుబల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త*

మండల పరిధిలోని వియం. బంజర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ దిమ్మె నిర్మాణ పనులను బుధవారం బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, అడవిమల్లేల సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి భూక్య ప్రసాద్, సిడిసి చైర్మన్ ముక్కెర భూపాల్‌రెడ్డి, పెనుబల్లి మండల యూత్ వింగ్ వంగా నిరంజన్ గౌడ్, నీలాద్రీశ్వర ఆలయ డైరెక్టర్ వంగా సురేష్, మండల సోషల్ మీడియా మరీదు చంద్రశేఖర్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గోదా శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నాయకులు కొప్పుల గోవిందరావు, వంగా చంద్రశేఖర్, తేళ్ళూరి నాగేశ్వరరావు, సర్పంచ్ తావు నాయక్, ముత్తుం సత్యం ఉన్నారు.

# రంగస్థల కళాకారిణి సత్యకుమారికి సన్మానం



*కల్లూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త*

కల్లూరు మండల వాస్తవ్యురాలు, ప్రముఖ సీనియర్ కళాకారిణి సత్య హరిశ్చంద్ర నాటకంలో, చంద్రమతి పాత్రధారి నంధ్యాల సత్య కుమారి (సక్కు)కి గుంటూరు జిల్లా కళాకారుల సాంస్కృతిక సంక్షేమ సంఘం, గౌరీ శంకర కళా నాట్యమండలి కళా పోషకులు చెన్నుపాటి కృష్ణారావు సహకారంతో, ప్రముఖ వాస్తు సామ్రాట్ తలపురెడ్డి శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా కళావాణి బిరుదుతో పాటు, సువర్ణ అంగుళికముతో గుంటూరు, ఉప్పలపాడు గ్రామంలో సత్యకుమారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా పౌరాణిక కళాకారులు సాంస్కృతిక సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్లక శ్రీనివాసరావు, వైశ్య కళారత్న సానిశెట్టి సాంబశివరావు, కళాకారులు దర్శి శ్రీను, గురువర్యులు పిచ్చేశ్వరరావు, కళా అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతుల మేలు కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు : కందాళ



***నేలకొండపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:***
రైతుల మేలు కోసమే రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, వాటిని రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. బుధవారం బోదులబండ, పైనంపల్లి, నాచేపల్లి పిఏసిఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ నందు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకు వచ్చిన ధాన్యం తేమ శాతంను ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కాంపు కార్యాలయం నందు లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, సిడిసి నెల్లూరి లీలాప్రసాదు, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి, బోదులబండ పిఏసిఎస్ చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, అనంతు కాశయ్య, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, ఏఎంసి కార్యదర్శి శ్రీనివాసరావు, ఏడిఏ విజయచందర్, సొసైటీ సిఇవోలు నాగేశ్వరరావు, జగదీష్, కోటయ్య, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, మంగాపురంతండా, నాచేపల్లి, ఆచార్లగూడెం గ్రామాల సర్పంచ్‌లు భూక్యా సుధాకర్, మండడి రాజేష్, రేగూరి శ్రావణ్‌కుమార్, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, స్థానిక దేవాలయాల చైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, కూరాకుల నాగేశ్వరరావు, బాజా నాగేశ్వరరావు, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, అనగాని నర్సింహరావు నంబూరి సత్యనారాయణ, కుండా శ్రీనివాసరావు, నల్లాని మల్లిఖార్జునరావు, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, కొండా కనకప్రసాదు, మరికంటి రమేష్, బచ్చలకూరి శ్రీనివాసరావు, దేగల నర్సింహరావు, సమ్మద్, కందరబోయిన భానుప్రసాదు, బాణోత్ శంకర్, నేరెళ్ళ నర్సింహరావు, పాపినేని వెంకటనారాయణ, పెద్దపాక వెంకటేశ్వర్లు, పిన్నబోయిన కోటేశ్వరరావు, నూరేపల్లి వేణునాధం, బొలికొండ వెంకటనారాయణ, సామాల

# బిజెపి ఫాసిస్టు ప్రభుత్వాన్ని పారదోలేందుకు ఐక్యంగా పోరాడాలి బాగం



***నేలకొండపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:***
బిజెపి ఫాసిస్టు ప్రభుత్వాన్ని పారదోలేందుకు వామపక్షశక్తులు, ప్రజలు ఐక్యంగా పోరాడాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాగం హేమంతరావు పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు సిపిఐ ప్రజాపోరు యాత్ర బహిరంగసభ జరిగింది. అంతకు ముందు గువ్వలగూడెం, ముజ్జుగూడెం, అనాసాగరం, సదాశివపురం, పాతకొత్తూరు, కొత్తకొత్తూరు, నేలకొండపల్లి వరకు ప్రజాపోరు యాత్ర నిర్వహించారు. ఈ ప్రజాపోరు యాత్రకు సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు తమ మద్దతును, సంఘీభావం తెలిపారు. అనంతరం స్థానిక పిఎస్ఆర్ సెంటర్ నందు జరిగిన బహిరంగసభలో బాగం హేమంతరావు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెడుతోందని ఆయన విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమాఖ్య స్ఫూర్తికి బిజెపి ప్రభుత్వం భంగం కల్గిస్తోందని ఆయన అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లకు వ్యతిరేకంగా మాట్లాడే వారిని జైళ్ళల్లో పెడుతున్నారని ఆయన ఆరోపించారు. రైతుల సబ్సిడీలకు ప్రభుత్వం కోత పెడుతోందని ఆయన విమర్శించారు. బిజెపి ప్రభుత్వ పాలనలో ఆదాని ఆస్తులు లక్ష కోట్లకు పెరిగాయని ఆయన చెప్పారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను బిజెపి ప్రభుత్వం అడ్డదారుల్లో అమలు చేయాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం మతం పేరిట విద్వేషాలను రెచ్చగొడుతోందని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్ర బిజెపి ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా వివక్షత చూపుతోందని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారం లోకి రావాలని చేస్తున్న చర్యలను ప్రజలు అడ్డుకోవాలని ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పై సిపిఐ పార్టీ నిరంతరం పోరాటాలు చేస్తోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాదు, జిల్లా నాయకులు ఎండి మౌలాన, జితేందరరెడ్డి, పోటు కళావతి, నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు, మండల సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, మండల సిపిఐ నాయకులు కనకబండి సీతారాములు, బాగం నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి



***నేలకొండపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:***
నేలకొండపల్లిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఫోటో,వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు, నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకుడు జెర్రిపోతుల సత్యనారాయణ డిమాండ్ చేసారు. బుధవారం హైదరాబాద్ నగరం లోని శిల్ప కళాకేంద్రం నందు జరిగిన ఒక సమావేశంలో రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి శ్రీనివాసగౌడ్‌ను ఆయన కల్సి వినతిపత్రం అందచేసారు. భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయం నిర్మాత, ప్రముఖ వాగ్గేయ కారుడు భక్తరామదాసు నేలకొండపల్లి లోనే జన్మించారని, ఇక్కడ ఉన్న భక్తరామదాసు ధ్యాన మందిరంను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయాలని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే, దక్షిణ భారతదేశం లోనే అతిపెద్దదైన బౌద్ధస్థూపం నేలకొండపల్లి గ్రామ సమీపంలోనే ఉందని, ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించాలని కోరారు. అంతేకాక, భాషా,సంస్కృతికశాఖ సంచాలకులు మామిడి హరికృష్ణను కూడా ఆయన కల్సి వినతిపత్రం అందచేసారు. అలాగే, ఫోటో,వీడియోగ్రాఫర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రి శ్రీనివాసగౌడ్‌కు వినతిపత్రం అందచేసినట్లు ఫోటో,వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, నేలకొండపల్లి మండల ఫోటో,వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గొలుసు ఆంజనేయులు తెలిపారు.

# దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు బీజేపీ కుట్రలు : సీపీఐ





***ముదిగొండ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :***
మతోన్మాదం పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు ఆరోపించారు. సీపీఐ పోరు యాత్రలో భాగంగా బుధవారం ఇంటింటికి సీపీఐ కార్యక్రమం ముదిగొండలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్ శక్తులకు దేశాన్ని తాకట్టు పెడుతుందని ఆయన అన్నారు. అనంతరం ముదిగొండలో సీపీఐ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు బండి రమేష్, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, మండల నాయకులు టీవీఎస్ కళ్యాణ్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర నాయకులు జిమ్మిలు జితేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు కొండపర్తి గోవిందరావు, పోటు కళావతి, ఏపూరి లలితాదేవి, మండల నాయకులు గంగదారి బాబు తదితరులు పాల్గొన్నారు.




# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



***తిరుమలాయపాలెం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :***
మండల పరిధిలోని జూపేడ బీరోలు గ్రామాల్లో ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పాలేరు శాసన సభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి ప్రారంభించారు. వరి పంటను పండించిన రైతులు ఐకెపి కేంద్రాల వద్ద విక్రయించాలని ఆయన కోరారు. చుట్టుపక్కల ప్రాంతాల రైతులు ధాన్యాన్ని ఇప్పుడైనా తీసుకొచ్చి అమ్ముకోవచ్చని తెలిపారు. ప్రైవేట్ వ్యాపారుల వద్ద ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని సూచించారు. అనంతరం జింకలగూడెం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ముస్లీం సోదరులకు అందించిన దుస్తులను ముస్లీం సోదరులకు ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లీం మైనార్టీల పట్ల ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని మైనార్టీలు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి పుల్లయ్య, ఎంపీడీవో జయరాం, ఏపీఎం అలివేలు మంగ, సీసీలు బండ్ల నాగేశ్వరరావు, సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, బోడ రంగా, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

# ముస్లీమ్ సోదరులకు కందాళ ఇఫ్తార్ విందు





***నేలకొండపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:***
రంజాన్ పండుగను పురస్కరించుకుని బుధవారం రాత్రి శ్రీసీతారామ ఫంక్షన్‌హాల్ నందు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ముస్లీమ్ సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం, రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తున్న దుస్తులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, ఎంపిపి వజ్జా రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, సిడిసి నెల్లూరి లీలాప్రసాదు, ఎంపిడివో కే.జమలారెడ్డి, తహసీల్దార్ దార ప్రసాదు, పిఏసిఎస్ చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, వివిధ దేవాలయాల చైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, కూరాకుల నాగేశ్వరరావు, బాజా నాగేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు వజ్జాశ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కుండా శ్రీనివాసరావు, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, కొండ కనకప్రసాదు, కందరబోయిన భానుప్రసాదు, సామాల కోటేశ్వరరావు, మాదాసు ఆదాం, ముస్లీమ్ సోదరులు, జమామసీదు కమిటి పెద్దలు ఎస్‌కే.జమాల్, ఎస్‌కే.అబ్దుల్, ఎస్‌కే.సత్తార్, ఖాలీదు, మీరా, ఖాజామియా, ఎస్‌కే.రహీం పాల్గొన్నారు.

# ప్రభుత్వమే నిరుపేదలకు గృహాలు కట్టించాలి

**కామేపల్లి:** ఇళ్ల స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలను,స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కొరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రూ.10లక్షలుఇవ్వాలని ప్రజా పంథా సంయుక్త మండలాల కార్యదర్శి ఎన్వి రాకేష్ డిమాండ్ చేశారు. పండితాపురంలో ఇంటింటా సర్వే నిర్వహించి, తహశీల్దార్ కోట రవికుమార్‌కు వినతిపత్రంను అందజేశారు.గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో చల్లా రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎండ తీవ్రతకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**



**కొత్తగూడెం, ఏప్రిల్ 19 – ప్రభాతవార్త:**
ఎండ తీవ్రతకు గురికాకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ అనుదీప్ అన్నారు. ప్రజలు ఎండ తీవ్రతకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారంఆయన ఒక ప్రకటన జారీ చేశారు. తలనొప్పి, తలతిరగడం, తీవ్రమైన జ్వరం కలిగిఉండటం, చర్మం పొడిబారడం, మత్తు, నిద్ర, వాంతులు, కలవరింతలు, ఫిట్స్, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితి ఉంటుందన్నారు. ఆరుబయట పనిచేసే వారు సూర్యరశ్మి నుంచి కాపాడుకునేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తరచూ నీళ్లు తాగుతూ బయటకు వెళ్లేటప్పుడు వెంట మంచినీళ్లు ఉండేలా చూసుకోవాలని, వేసవిలో ఎక్కువగా నిమ్మరసం, కొబ్బరి నీళ్లు లాంటివి సేవిస్తూ ఉండాలని, తెలుపు రంగు, తేల వర్ణములు కలిగిన పలుచటి కాటన్ వస్త్రాలను ధరించాలని, తలకు వేడి తగులకుండా టోపి లేదా రుమాలు చుట్టుకోవాలని, పలుచటి మజ్జిగ, గ్లూకోజ్ నీరు , చిటికెడు ఉప్పు, చెంచా చెక్కర ఒక గ్లాస్ నీటిలో కలుపుకొని ఇంటిలోనే తయారు చేయబడిన ఓఆర్ఎస్ ద్రావణం తాగినట్లైతే వడదెబ్బ నుంచి సత్వర ఉపశమనం కలుగుతుందన్నారు. వడదెబ్బ తగిలినవారిని నీడలో చల్లని ప్రదేశంలో ఉంచాలని, శరీర ఉష్ణోగ్రత పెరుగుతూ ఉంటుందని, సాధారణ ఉష్ణోగ్రత వచ్చే వరకు తడిగుడ్డతో తుడుస్తూ ఉండాలని, చంటి పిల్లలు, గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్న వారు వడగాల్పులకు గురికాకుండా కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.

**- ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు చేయకూడనివి...**

ఎండలో తిరగకూడదు. బాగా ముదురుగా ఉండే రంగు దుస్తులు ధరించకూడదు. కాఫీ, టీలు అధిక వేడిమి సమయంలో సేవించడం మంచిది కాదు. అధిక ఉష్ణోగ్రత ఉన్న ప్రాంతాలకు వెళ్లకూడదు. ఎండ వేడిమిలో ఎక్కువసేపు పనిచేయకూడదు. మధ్యమధ్యలో చల్లని ప్రదేశంలో సేద తీరుతూ పనిచేయాలి. తగిన జాగ్రత్తలు లేని నిల్వ చేయబడిన ఆహారం అధిక వేడి వల్ల తొందరగా చెడిపోతాయి. వాటిని భుజించవద్దు. డయేరియాకు గుఇర అయ్యే ప్రమాదం ఉంది. ఎండలో పార్కు చేసిన కారులో చిన్న పిల్లలను, వృద్ధులను అనారోగ్య స్తులను ఎక్కువ సేపు ఉంచకూడదు. తలపై రక్షణగా గొడుగు, టోపీ, రుమాలు లేకుండా ఎక్కువసేపు ఎండలో ఉండకూడదు. వడదెబ్బ తగిలిన వారిని వేడి నీటిలో తడిపిన గుడ్డతో తుడవకూడదు. వడదెబ్బ తగిలిన వారిని సమీప ఆరోగ్య కేంద్రాలకు తీసుకెళ్లడంలో ఆలస్యం చేయకూడదు.



## నేత్రానందపర్వంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## ఈ నెల 23న గ్రూప్ -4 శిక్షణ తరగతులకై ధఱఖాస్తుల ఆహ్వానం

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

**భద్రాచలం ప్రభాతవార్త:**
ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో గల గిరిజన నిరుద్యోగ యువతకు గ్రూప్-4 ప్రభుత్వ నియామకాల యందు ఉచిత శిక్షణ ఇచ్చుటకు దరఖాస్తులు సమర్పించిన వారికి తుది ఎంపిక చేయడం కొరకు ఈనెల 23న టీడబ్ల్యూ, బిఈడి కాలేజి చర్ల రోడ్డు, భద్రాచలం, యూత్ ట్రైనింగ్ సెంటర్, సుదిమల్ల, ఇల్లందు నందు ఉదయం 11 గంటల నుండి 12:30 గంటల వరకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించబడుతుందని, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పొట్రు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు దారుల పరీక్షల ప్రదేశం కొరకు ఆన్లైన్ వెబ్సైట్ నందు ఇవ్వడం జరిగిందని, కావున దరఖాస్తుదారులు పరీక్షా ప్రదేశంకు ఒక గంట ముందుగా అనగా 10 గంటలకు దరఖాస్తు ఆక్నాలెజ్డ్ మెంట్ అండ్ ఆధార్ కార్డు తీసుకొని వచ్చి పరీక్షకు హాజరు కావలసిందిగా ఆయన కోరారు. ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో ఇంతకుముందు పీసీ/ఎస్ఐ, గ్రూప్ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులు ఈ స్క్రీనింగ్ టెస్ట్/గ్రూప్-4 శిక్షణకు అవకాశం లేదని తెలుపుతూ, ఇతర వివరాలకు వైటిసి ఇల్లందు8106141505, భవిత సెల్ ఐటీడీఏ భద్రాచలం 8143840906 ఫోన్ నెంబర్లను సంప్రదించి తెలుసుకోవాలని ఆయన కోరారు.

# ఆహార సంస్థ గోడౌన్లను సందర్శించిన కలెక్టర్ గౌతమ్



**ఖమ్మం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:**
సీఎంఆర్ బియ్యాన్ని ఏరోజు కారోజు స్వీకరించి మిల్లర్లకు ఇబ్బందులకు కలుగకుండా చూడాలని కలెక్టర్ వి.పి. గౌతమ్ భారత ఆహార సంస్థ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక భారత ఆహార సంస్థ గోడౌన్లను సందర్శించి, సీఎంఆర్ బియ్యం అన్‌లోడింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు. ఒక్కోలారీ అన్‌లోడ్‌కి ఎంత సమయం పడుతుంది, ప్రక్రియ ఎలా చేపడుతోందనే విషయాన్ని అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 64 రైస్ మిల్లులు ఉన్నట్లు, ఇవి రోజువారి 2,500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగి ఉన్నట్లు తెలిపారు. రోజు కనీసం 2,000 మెట్రిక్ టన్నులు సీఎంఆర్ బియ్యం భారత ఆహార సంస్థ స్వీకరించాల్సి ఉండగా, స్థలం లేదని 1,200 మెక్రిటక్ టన్నులు మాత్రమే తీసుకుంటున్నందున మిల్లులో నిల్వలు పేరుకుపోయి ధాన్య సేకరణకు సమస్యలు తలెత్తుతున్నట్లు తెలిపారు. భారత ఆహార సంస్థకు 75,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్లు ఉన్నట్లు, వీటిలో ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల సీఎంఆర్ బియ్యం సేకరణకు కేటాయించినట్లు, ఖమ్మంజిల్లాలో ధా న్యం దిగుబడి ఎక్కువగా ఉన్నందున జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా రఘునాథపాలెంలో 25,000 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ఎస్‌డబ్ల్యూజీ గోడౌన్లు ఉన్నట్లు, వాటిని భారత ఆహారసంస్థ లీజుకు తీసుకొని నిల్వకు స్థల కొరత లేకుండా చూడాలని, టోకెన్ల జారీ, లారీల కదలికలు, అన్‌లోడింగ్ ప్రక్రియలో వేగం పెంచాలన్నారు. రహదారిపై వేచి ఉన్న లారీల భద్రతపై చర్యలు తీసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అద నపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధికా గుప్తా, భారత ఆహార సంస్థ డివిజనల్ మేనేజర్ రంగ ప్రసాద్ నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, పౌరసర ఫరాల జిల్లా మేనేజర్ సోములు, అధికారులు పాల్గొన్నారు.

## రామయ్య సేవలో ఎండోమెంట్ అడిషనల్ కమిషనర్ జ్యోతి

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని బుధవారం సాయంత్రం దేవాదాయ ధర్మాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ కే.జ్యోతి దర్శించుకున్నారు. ఆమెకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆర్.రమాదేవీ, దేవస్థాన అధికారులు, అర్చకులు



ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా జ్యోతి అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి బదిలీ

**- నూతన జిల్లా జడ్జిగా వసంత్ పాటిల్**

**కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 19 – ప్రభాతవార్త:**
రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా జడ్జిగా పనిచేస్తున్న పసుపులేటి చంద్రశేఖరప్రసాద్ బదిలీ అయ్యారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్, జిల్లా జడ్జి చంద్రశేఖర్ ప్రసాద్‌ను మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ చేయడంతో అక్కడ పనిచేస్తున్న జిల్లా జడ్జి వసంత్ పాటిల్‌ను భద్రాద్రి



కొత్తగూడెం జిల్లా జడ్జిగా నియమించారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు మొత్తం 41మంది జిల్లా జడ్జిలు బదిలీలు అయ్యారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖరప్రసాద్ పనిచేసిన ఏడాది కాలంలో కోర్టు ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. భద్రాచలం, మణుగూరు, ఇల్లెందు న్యాయస్థానాల్లోని భవన సముదాయాలను సుందరంగా తీర్చిదిద్దారురు. అనేక సంచలనాత్మకమైన కేసుల్లో తీర్పుతిచ్చి జీవితఖ్ఐదు విధించారు. లోక్ అదాలత్‌లలో వేల కేసులను పరిష్కరించారు. వారి సేవలను జిల్లా వాసులు, న్యాయవాదులు మర్చిపోలేనివి.

## రంజాన్ విందు మత సామరస్యానికి ప్రతీక

**- పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్**

**ఖమ్మం క్రైం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:**



రంజాన్ విందు మత సామరస్యానికి ప్రతీక అని పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ అన్నారు. రంజాన్ ఉపవాసదీక్షల సందర్భంగా పోలీస్ కళ్యాణ మండపంలో బుధవారం పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందు ఆత్మీయత, విశాల ఆలోచనా దృక్పథానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ డీసీపీ కుమార్‌స్వామి, ట్రైనీ ఐపీఎస్ అవినాష్ కుమార్ ఏసీపీ రామోజీ రమేష్, ప్రసన్న కుమార్, ఏవో అక్తరున్నీసా బేగం, ఆర్‌లు రవి, శ్రీనివాస్, సాంబశివరావు, సిఐలు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.